# కరీంనగర్ సూర్య

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 14 జనవరి 2024 9 పేజీలు


## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు

సూర్య, మంథని



(వివరాలు 2లో)

### సమర్థవంతంగా పనిచేసి

## ఆదర్శవంతమైన జిల్లాగా రూపొందించాలి

**- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**

సూర్య మంథని



ప్రభుత్వ అధికారులు జిల్లా అభివృద్ధికి సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ప్రణాళికబద్ధంగా లక్ష్యాలు సాధించి మంచి పేరు సాధించి ఆదర్శవంతమైన జిల్లాగా రూపొందించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. శనివారం మంథనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పెద్దపల్లి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, రామగుండం సిపి , జిల్లా, డివిజన్ అధికారులతో సమీక్షించారు. ముందుగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జిల్లాలో అభివృద్ధి లక్ష్యాలు, సాధించిన ప్రగతి వివరాలను వివరించారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని పూర్తిగా విజయవంతం చేయడం జరిగిందని రెండు లక్షల 40 వేల 225 దరఖాస్తులు వచ్చాయని, 99.68 శాతం దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేసుకున్నామని, ఈ రోజు మొత్తం ప్రక్రియ పూర్తి చేసుకుంటామని తెలిపారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం జిల్లాలో విజయవంతంగా నడుస్తున్నదని తెలిపారు. తమ ఆదేశాల ప్రకారం జిల్లాలో అభివృద్ధి లక్ష్యాలు సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రభుత్వ శాఖల వారీగా వివరాలను అడిగి తెలుసుకుని శాఖల వారిగా సమీక్షిస్తూ సాధించవలసిన ప్రగతిపై సూచనలు, సలహాలు ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రాబోయే

(మిగతా 2లో)

### ఉన్నత పదవులకు

## అతుక్కుపోయారు....!

- జగిత్యాల నియోజకవర్గంలో అమలు కాని రిజర్వేషన్లు
- రాజ్యాంగ విరుద్ధంగా పదవుల్లో కొనసాగుతున్న ప్రజాప్రతినిధులు
- చోద్యం చూస్తున్న అధికారులు

సూర్య జగిత్యాల

అనుకోకుండా అంది వచ్చిన అవకాశం వదులుకోవడం అంటే ఎవరికైనా బాధగానే ఉంటుంది. అవకాశాలను వినియోగించు కోవడమే కాకుండా రాజ్యాంగబద్ధంగా కల్పించిన రిజర్వేషన్లను గౌరవించడం పాలకుల బాధ్యత అయితే వాటిని అమలయేలా చూడడం అధికారుల బాధ్యత. కాగా అవకాశాన్ని శాశ్వతంగా తమ వద్దనె అంటిపెట్టుకుని ఉండాలనే ఉద్దేశం అర్హులకు అన్యాయం చేసినట్టే అవుతుంది. ఈ లాజిక్ జగిత్యాల నియోజకవర్గ అధికారులు, ప్రజాప్రతినిధులు మిస్ అవుతున్నారు. ఈ నేపథ్యంలో జగిత్యాల నియోజకవర్గంలో పలువురు ప్రజాప్రతినిధులు రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నత పదవులు అనుభవిస్తూ కుర్చీలకు (మిగతా 2లో)



## ఘనంగా శ్రీ గోదారంగనాథ స్వామివారల కళ్యాణం

సూర్య ధర్మపురి



ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శ్రీ గోదారంగనాథ స్వామి వారి కళ్యాణం శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. దేవస్థానం ఆవరణలోని శేషప్ప కళావేదికపై శ్రీ గోదారంగనాథులస్వామి వారి కళ్యాణం, శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్యకళ్యాణ మహోత్సవం, స్వస్థి, పుణ్యాహవాచనం శ్రీ పురుషసూక్తం, లక్ష్మీ సూక్తంతో అభిషేకం, హారతి, మంత్రపుష్పం, తదితర కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, ముఖ్య అర్చకులు నంభి శ్రీనివాసాచార్యులు, రెనవేషన్ కమిటి సభ్యులు అక్కనపల్లి సురేందర్, ఇనగంటి రమ వెంకటేశ్వరరావు, గందె పద్మ, అర్చకులు నంభి అరుణ్ కుమార్, నేరెళ్ల సంతోష్ కుమార్, సూపరింటెండెంట్ కిరణ్, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



### కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్న

## గులాబీ తమ్ముళ్లు

సూర్య, వీణవంక



వీణవంక మండలంలోని పలు గ్రామాల టిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు సర్పంచులు మూకుమ్మడిగా ఆ పార్టీని వీడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నట్లు విశ్వసనీయ సమాచారం. మండ లంలో 26 గ్రామ పంచాయతీలు ఉండగా 10 గ్రామాల సర్పంచు లతో ఆరుగురు ఎంపిటిసిలతో కాంగ్రెస్ నాయకులు సంప్రదింపులు చేసినట్లు తెలిసింది. గత కొంత కాలంగా గ్రామాలలో అభివృద్ధి పనులు చేసినప్పటికీ వాటికి బిల్లులు రాకపోవడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో సర్పంచులు ఉన్నారు. బిల్లుల మంజూరికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రణవ్ బాబు మంత్రి పొన్నం ప్రభాకర్ నుండి స్పష్టమైన హామీ లభించినట్లు సమాచారం. హుజురా బాద్ నుండి గెలిచిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సైతం నియో జకవర్గానికి రాకపోవడం, గెలిచిన తర్వాత కృతజ్ఞత సభలు సైతం నిర్వహించకపోవడం, తన గెలుపు కోసం కృషి చేసిన వారిని పట్టించుకోకపో వడంతో పలువురు సర్పం చులు అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. వారిని కాంగ్రెస్ నాయకులు కలిసి కాంగ్రెస్ పార్టీకి ఆహ్వానించినట్లు తెలిసింది. మీ సమస్యలు పరిష్కారం చేయడానికి స్పష్టమైన హామీ వారికి ఇవ్వడంతో పార్టీ మారే ఆలోచనలు వారు చేస్తున్నట్లు.... ఇది సంక్రాంతి తర్వాత జరిగే అవకాశం ఉందని ప్రచారం జరుగుతుంది.

# సమర్ధవంతంగా పనిచేసి ఆదర్శవంతమైన జిల్లాగా రూపొందించాలి

(మొదటి పేజి తరువాయి)

ఐదు సంవత్సరాల కాలంలో జిల్లాలో చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలలో అధికారులు అందరూ సహకరించి, సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. జిల్లాకు సంబంధించిన ప్రతి సమస్య పరిష్కారం అయ్యే దిశగా పని చేయాలని, గతంలో నేను మంత్రిగా ఉన్నప్పుడు నా పని తీరులో రాజీ లేకుండా సమర్ధవంతంగా పని చేయడం జరిగిందని, ప్రజలు పదే పదే కార్యాలయాల చుట్టూ తిరుగుతు న్నారని, కార్యాలయాల చుట్టూ తిప్పించుకునే విధానం మారాలని, త్వరలో సిటిజన్ చార్ట్ తీసుకొస్తున్నామని తెలిపారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా జిల్లాలో ఆర్టీసి బస్ లలో మహిళలకు ఉచిత ప్రయాణం విజయవం తంగా నడుస్తు న్నదని, ఆక్యుపెన్సి రేట్ దాదాపు 80 శాతం నుండి 90 శాతం కు పైగా చేరుకున్నదని, మహిళలు సంతోషంగా ప్రయాణం చేస్తున్నారని, ఇప్పటివరకు మంథని డిపో పరిధిలో 2,12,773 మంది మహిళలు, గోదావరిఖని డిపో పరిధిలో 5,67,909 మహిళలు జీరో టికెట్టు తో ప్రయాణం సాగించారని, మంథని పరిధిలో 88 శాతం, గోదావరిఖని డిపో పరిధిలో 90 శాతం అక్యుపెన్సి రేటు చేరిందని తెలిపారు. సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా ఎంతమంది ప్రయాణం చేస్తారు, ఎన్ని బస్సులు ఆదనంగా కావాల్సి ఉంటుంది అనేవిషయం తెలియజే యాలని, మహాలక్ష్మి పథకం అమలు తీరును అధికారులు తనిఖీ చేసి పరిశీలించి ప్రజల అభిప్రా యాలను తెలుసుకొని లోటుపాట్లను సవరించే విధంగా సూచనలు, సలహాలు ఇవ్వాలని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ లో 10 లక్షల సదుపాయాన్ని అమలు చేసినప్పటి నుండి జిల్లాలో ఇప్పటివరకు 108 మంది సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. మంథని, పెద్దపల్లి, గోదావరిఖని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలకు సంబంధించి యంత్రాంగం పని తీరు మారి సమర్ధవంతంగా అభివృద్ధి చేసేలా కట్టుదిట్టమైన ప్రణాళికలు సిద్ధం చేసి సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ను ఆదేశించారు. అన్ని మున్సిపాలిటీలు, మోడల్ మున్సిపాలిటీలు గా, కార్పొరేషన్ మోడల్ మునిసిపల్ కార్పొరేషన్ గా మారేలా చర్యలు చేపట్టాలని సూచించారు. రొటీన్ గా పని చేయకుండా సమర్ధవంతమైన విధులను నిర్వహిస్తూ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న అనేక పనులను, పెండింగ్లో ఉన్న పనులను ఏ విధంగా పూర్తి చేద్దాం అనే ఆలోచన ఉండాలని, మార్చి లోపల ఎన్ని కంప్లీట్ చేసుకోవచ్చు నివేదిక తయారు చేయాలని, మార్చిలోపల పంచాయ తీరాజ్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, క్యారీ ఓవర్ ఫండ్స్ పనులను పూర్తి చేయాలని అన్నారు. మన ఊరు మన బడిలో ఇప్పటివరకు ఎన్ని పనులు పూర్తి చేసాం, ఇంకా ఎన్ని పనులు పెండింగ్ లో ఉన్నాయి, ఏ ఎ పనులు చేయాల్సి ఉన్నది నివేదిక తయారు చేయాలని, విద్యాపరంగా జిల్లాను ఆదర్శవంతమైన జిల్లాగా తీర్చిదిద్దాలని తెలిపారు. శాఖా పరంగా చేపట్టే కార్యక్రమాలలో కొన్ని శాఖల్లో ఇంప్రూవ్మెంట్ ఉండాలని, పనితీరులో మార్పు రావాలని సూచించారు. జిల్లాలోని ఆస్పత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందేలా మార్పు తీసుకొని రావాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి జిల్లా కలెక్టర్ తో సమీక్షిస్తానని శాఖల వారీగా ఇంప్రూవ్మెంట్ కనబడాలని సూచించారు. ప్రజా సంక్షేమం, ప్రజా శ్రేయస్సు కోసం సమర్ధవంతంగా పని చేయాలని, అన్ని విభాగాలలో మార్పు కనబడాలి అని, జిల్లాలో గతంలో అల్లకల్లోలం సృష్టించారని, ప్రజలు స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో ఉండే విధంగా పోలీసులు సహకరించాలని రామగుండం సి.పి. రెమా రాజేశ్వరికి సూచించారు. ఖరీఫ్ 2023-24 వరి ధాన్యం సేకరణ కొరకు జిల్లాలో 307 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, ఇప్పటి వరకు ఒక లక్షా 88 వేల 918 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని, దీని విలువ 415.77 కోట్లు కాగా, 88 శాతం డబ్బులు 365.53 కోట్ల రూపాయలను రైతులకు చెల్లించడం జరిగిందని మార్కెటింగ్ అధికారి మంత్రికి తెలుపగా, ఈసారి ధాన్యం సేకరణలో తరుగు, తేమ పేరిట ఒక్క రైతు నుండి కూడా గింజ తగ్గింపు తీయలేదని, తీసుకున్న ధాన్యానికి పూర్తి చెల్లింపులు చేయడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో మార్పు సాధ్యమైందని ప్రతి రైతు సంతోషంగా ఉన్నారని మంత్రి తెలిపారు. ఉద్యానవన శాఖ ద్వారా జిల్లాలో ఆయిల్ ఫామ్ పంటల సాగును ప్రోత్సహించాలని, రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని, పశు సంవర్ధక శాఖ, డి.ఆర్.డి.ఓ శాఖ పనితీరును పరిశీలిస్తూ ఈ.జి.ఎస్, ఆసరా పెన్షన్ లు, సెర్ప్ యాక్టివిటీస్ పెరగాలని చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు, స్వయం ఉపాధికి ప్రోత్సహించాలని, వైకుంఠధామా లలో, సెగ్రిగేషన్ షెడ్డుల్లో పూర్తి సౌకర్యాలు కల్పించాలని, జిల్లాలో పెండింగ్లో ఉన్న రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని, డంపింగ్ యార్డ్ ఏర్పాటు పై చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు సూచించడం జరిగిందని, మెప్మా ద్వారా అర్బన్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అందుకు తగిన విధంగా యాక్షన్ ప్లాన్ తయారు చేసి సమర్పించాలని స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ కు సూచించారు. టూరిజం అనుకూలమైన ప్రదేశాలను గుర్తించి టూరిజం ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని సూచించారు. అందరం కలిసికట్టుగా పనిచేసే జిల్లాను ఆదర్శవంతమైన జిల్లాగా మార్పు చేయాలని, ప్రణాళికలు రూపొందించుకొని పని చేద్దామని, ప్రభుత్వ పరంగా ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలలో ముందుండాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ,, జెడ్పీ సి.ఈ.ఓ. శ్రీనివాస్, డి.ఆర్.డి.ఓ. శ్రీధర్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే.ప్రమోద్ కుమార్, ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ రమా కాంత్, డిపిఓ చంద్రమౌళి, డీ.ఎస్.ఓ. ఏ. ప్రేమ్ కుమార్, డి.ఎం. సివిల్ సప్లై శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, ఆర్ అండ్ బి ఈ. ఈ., డి.పి.ఆర్.ఈ., తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ గొదా రంగనాదుల కల్యాణ మహోత్సవం

01 సూర్య కరీంనగర్ ప్రతినిధి



స్థానిక 42వ డివిజన్ లో వావిలాలపల్లి రామాలయం టెంపుల్ లో ఘనంగా శ్రీ గొదా రంగనాదుల కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది.వేధ పండితులు శ్రీమాన్ డాక్టరు.కలకుంట్ల వరప్రసాద్ చార్యులు చేతుల మీదుగా ఎంతో భక్తశ్రద్ధలతో 42వ డివిజన్ కార్పొరేటర్ మేచినేని వనజ అశోక్ రావు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.ఆలయ ప్రధాన కార్యదర్శి బీవీ రావు స్వామి వారికి తలంబ్రాలు సమర్పించారు. గోదా రంగనాధుల కళ్యాణం చేసుకోవడం ద్వారా స్వామి వారి కృప కటాక్షాలు మన అందరి పై ఉంటాయి కానీ అని సంస్థ పీడా దోషాలు అన్ని తొలగి పోతాయి అని ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ఉండాలని ఈ గోధా కళ్యాణం చేసుకోవడం జరుగుతుంది అని ప్రధాన పూజారి వేద పండితులు శ్రీమాన్ డాక్టర్ కల కుంట్ల వరప్రసాద్ చార్యులు అన్నారు. ఈ స్వామి వారి కళ్యాణం చేసుకోవడం కోసం డివిజన్ నుంచి 1000 మంది భక్తుల వచ్చి స్వామి వారి దర్శనం చేసుకొని వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు ఇవ్వడం జరిగింది అని రామాలయం ఆలయ కమిటీ ప్రెసిడెంట్ మేచినేని అశోక్ రావు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి బీవీ రావు కోశాధికారి సిరికొండ వెంకటేశం, యం.పవన్ రావు ప్రవీణ్ రావు రమ్య కృష్ణ,వీ్ప రవీందర్ రావు, డా.సంజీవ్ రావు, వెంకట్ రత్నమ్మ,పద్మ సుమతి సత్య ప్రియ, లంక రవీందర్, డీ.రవీందర్, నరేందర్ రావు యం.అశోక్ రావు తదితరులు పాల్గొన్నారు.



## గడపగడపకు అయోధ్య రామయ్య అక్షంతల పంపిణీ



సూర్య-కోరుట్ల

అయోధ్య రామయ్య అక్షంతలను శనివారం కోరుట్ల పట్టణంలోని 16వ వార్డులో ఇంటింటా పంపిణీ చేశారు. పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ మహాదేశ్వర స్వామి దేవాలయంలో అక్షంతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో పాల్గొన్న అనంతరం 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మా రాజారెడ్డి మాట్లాడుతూ రామజన్మభూమి అయినా అయోధ్యలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో ఈనెల 22 న విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం ఉందన్నారు. ఈ సందర్భంగా భారతదేశంలోని ప్రతి ఇంటికి రామయ్య అక్షింతలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 22 రోజున ప్రతి ఒక్కరూ వారి వారి ఇండ్లలో పూజలు నిర్వహించి ఐదు దీపాలను వెలిగించాలని, అందులో నుండి రెండు దేవతల వద్ద, రెండు ఇంటి ముఖ ద్వారం వద్ద ,మరొకటి తులసమ్మ వద్ద వెలిగించాలన్నారు. ఈ అక్షంతలతో ఇంట్లో పెద్దలు కుటుంబ సభ్యులను దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహాదేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గెల్లి గంగాధర్, కట్కూరి లక్ష్మీనారాయణ, చిరు మల్ల ధనుంజయ్, గట్ల శివకుమార్, గంగుల రాజకుమార్ , రొండి రవికుమార్, జాల వినోద్ ,దామ శ్రావణ్, తిపిరి వంశీ, మేకల మహేష్, పసుల విక్రమ్, బలిజ శివప్రసాద్, దామా సచిన్, చిరంజీవి, మహిళలు ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు

సూర్య, మంథని

సూర్య దినపత్రిక 2024 క్యాలెండర్ ను శనివారం తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమలు,శాసన సభ వ్యవహారాల శాఖ మాత్యులు గౌ, దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పత్రికా రంగంలో సూర్య దినపత్రికకు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు.ఎన్నో పరిశోధనాత్మక కథనాలు,ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న సూర్య దిన పత్రిక విశేష ప్రజాదరణ పొందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కేతిరెడ్డీ పవన్ రెడ్డి,మంథని ఆర్సీ ఇంచార్జ తాటి వాసు గౌడ్, ముత్తారం మంథని రిపోర్టర్ లు కాసు తిరుపతి,అంజి బాబు,ఫోటోగ్రాఫర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ నగరపాలక సంస్థలో అవినీతి రాజ్యమేలుతుంది..

- అవినీతికి అడ్డగా మున్సిపల్ కార్పొరేషన్ ను మార్చిన మేయర్
- బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్

సూర్య కరీంనగర్ ప్రతినిధి



కరీంనగర్ నగర పాలక సంస్థలో అవినీతి రాజ్యమేలుతుందని, మేయర్ సునీల్ రావు మున్సిపల్ కార్పొరేషన్ ను అవినీతికి అడ్డాగా మార్చారని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాస్ ఆరోపించారు. శనివారం కరీంనగర్లోని బిజెపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థలో ప్రజా ప్రతినిధులు ,అధికారులు కుమ్మక్కై కోట్లు దండుకుంటు న్నారన్నారు. వాడకంలో లేని వాహనాలకు సైతం బిల్లులు దండుకుంటు న్నారని, డీజిల్ వాడకం పేరిట భారీ కుంభకోణం జరిగిందని ఆయన ఆరోపించారు. స్మార్ట్ సిటీ వర్కులో నాణ్యత లోపాలు, జంక్షన్ల నిర్మాణంలో , రహదారులు , డ్రైనేజీల నాసిరకం పనులు జరిగాయన్నారు, ముఖ్యంగా కాంట్రాక్టర్ల దగ్గర కమిషన్లకు కాసులకు నగరపాలక సంస్థ మేయర్ అలవాటు పడ్డారని , అందుకే నాసిరకం పనులపై నోరు మెదపడం లేదన్నారు. నగరపాలక సంస్థలో జరుగుతున్న అవినీతిపై , అక్రమాలపై బిఆర్ఎస్ నేత మాజీ మేయర్ రవీందర్ సింగ్ బాహాటంగానే వ్యాఖ్యలు చేశారని, 130 కోట్ల అవినీతి జరిగిందనే విషయంపై ఆరోపణలు చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. సొంత పార్టీ నేతలే మేయర్ సునీల్ రావు అవినీతిపై ఆరోపణలు చేస్తున్నారని, అవినీతికి ఇంతకంటే ఉదాహరణ ఏమి అవసరం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నగరపాలక సంస్థ అవినీతి అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## ఈనెల 17న సమ్మక్క సారలమ్మ జాతరలో వ్యాపారాలకు వేలం పాట

సూర్య శంకరపట్నం

రాష్ట్రవ్యాప్తంగా వచ్చేనెల 21 నుండి 24 వరకు శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాలు జరగనున్నాయి. శంకరపట్నం మండల కేంద్రంలో మేడారం జాతరను తలపించే స్థాయిలో జరగనున్న శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరలో వ్యాపార నిర్వహణ కోసం నిర్వాహకులకు ఈనెల 17న కేశవపట్నం గ్రామపంచాయతీ కార్యాలయం నందు బహిరంగ వేలం ప్రకటన జరుగునని ఆలయ ఈవో తెలిపారు. ఈ వేలం ప్రకటనలో పాల్గొను వారు. ఆసక్తి గలవారు ఫారంలో వివరాలు నమోదు చేసి టెంకాయల ,వ్యాపారానికి, బెల్లం (బంగారం), వ్యాపారానికి తలనీలాలు, వ్యాపారానికి ఇతర వ్యాపారాలకు ఆయా అంశములను బట్టి నగదు డిపాజిట్ చెల్లించి ఫీల్డ్ కవర్ ద్వారా అందించి బహిరంగ వేలం ప్రకటనలో పాల్గొనవచ్చని ఆలయ ఈవో డివి. మారుతీ రావు, చైర్మన్ గుర్రం స్వామి గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## గోదాదేవి కళ్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్ అడ్లురిలక్ష్మణ్ కుమార్

సూర్య ఎండపల్లి



మండలం గుల్లకోట గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో శనివారం గోదాదేవి కళ్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. పూజారులు వారికి శాలువాతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి,గొల్లపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిశాంత్ రెడ్డి,ఎంపీటీసీలు,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక క్రమశిక్షణ తీసుకొచ్చి ఆరు గ్యారెంటీల అమలుకు కార్యాచరణ

- కలవచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన మంత్రి
- కలవచర్ల గ్రామ సమస్యల పరిష్కారానికి చర్యలు

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్థిక క్రమశిక్షణ తీసుకొచ్చి ఆరు గ్యారెంటీల ను అమలు చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రామగిరి మండలం లో పర్యటించి ఎం.జి.ఎన్.ఆర్. ఈ.జి.ఎస్., జి.పి. నిధులు 23 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన కల్వచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. అనంతరం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, కలవచర్ల గ్రామంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సమయంలో గ్రామంలో రోడ్డు నిర్మించడం జరిగిందని, గత ప్రభుత్వం రోడ్డుకు కనీసం మరమ్మతులు కూడా చేయలేదని, గ్రామ ప్రధాన రహదారి కమాన్ నుంచి లంక



కేసారం వరకు గల రోడ్డుకు మంజూరు చేయిస్తానని, గ్రామానికి సంబంధించిన సమస్యలను సర్పంచ్, ఎంపిటిసి గ్రామ వార్డు సభ్యులు తన దృష్టికి తీసుకొని వచ్చారని, తన పరిధిలో ఉన్న సమస్యలను తప్పకుండా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆరు గ్యారెంటీ లలో భాగంగా మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించామని, నెల రోజుల నుండి మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని, 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచి రాజీవ్ ఆరోగ్యశ్రీ లో వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఆరు గ్యారెంటీ లు అమలు తమ ప్రధాన ధ్యేయమని, ఆర్థిక క్రమ శిక్షణ తీసుకొచ్చి ఆరు గ్యారెంటీ లను అమలు చేస్తామని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో తీసుకున్న దరఖాస్తులలో డుప్లికేసి లేకుండా అర్హులను నిష్పక్షపాతంగా ఎంపిక చేసి లబ్ది చేకూరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగిరి తహసీల్దార్ రామ్ చందర్ రావు, డి.ఎల్ పి.ఓ. రాంబాబు, ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, సర్పంచ్ గంట పద్మ వెంకట రమణారెడ్డి, ఉప సర్పంచ్, ఎంపిటిసి సందీప్,పంచాయతీ కార్యదర్శి సాత శ్రీనివాస్, గ్రామ వార్డు సభ్యులు, కో ఆప్షన్ మెంబర్స్, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ వంశీకృష్ణని కలిసిన నాయకులు

**సూర్య, వీణవంక**



నూతన ఎస్ఐ గా వంశీకృష్ణ ఇటీవల బదిలలో భాగంగా వీణవంక మండలానికి వచ్చారు. కాగా శనివారం ఎంపీటీసీ ల ఫోరం జిల్లా అధ్యక్షులు నాగిడి సంజీవరెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు, సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, నరసింహారెడ్డి లు ఎస్ఐ వంశీకృష్ణ ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

## మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ని ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు, డివైఎఫ్ పై జిల్లా కార్యదర్శి మల్లారపు అరుణ్ కుమార్ నిర్వహించారు . ఈ క్రికెట్ పోటీలను ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచి పాటి దినాకర్ సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులకు క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శరీర దృఢత్వంతగా ఉంటారని ఆరోగ్యపరంగా బాగుంటారని ఆర్మీ పోలీస్ లాంటి ఉద్యోగాలకి క్రీడలు ఎంతో దోహద పడతాయని అన్నారు. ఈ ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గాంతుల మహేష్ ఆర్గనైజర్స్ ప్రవీణ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ గోదా రంగనాథ స్వామి వారి తిరుకళ్యాణం మహోత్సవం

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



శ్రీ శ్రీ శ్రీ తాపాల లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం నందు శనివారం శ్రీ గోదా రంగనాథ స్వామి వారి తిరుకళ్యాణం మహోత్సవం ప్రధాన అర్చకులు తిరునగర్ వెంకటాద్రి స్వామి, సహాయక అర్చకులు చే నిర్వహించబడినది. ఈ కళ్యాణం లో పాల్గొన్న భగవాన్ బంధువులందరు కలసి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా జరిపించడం జరిగినది. స్వామివారి కళ్యాణం సందర్భంగా గుడిలో అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు అధ్యక్షులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి కార్యదర్శి కేతిరెడ్డి ఎల్లారెడ్డి కోశాధికారి పెండ్యాల కొండల్ రెడ్డి ఉపాధ్యక్షులు సింగిరెడ్డి చిన్న ఎల్లారెడ్డి , గుంటుకు కనకయ్య



, విజేందర్ రెడ్డి మడుగు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ జక్కన్న శ్రీవాణి, ఎంపీపీ కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## చల్లూరులో అయోధ్య రాముని అక్షింతల ఊరేగింపు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం చల్లూరు గ్రామంలో శనివారం అయోధ్య రాముని తలంబ్రాల ఊరేగింపు వైభవంగా జరిగింది. ఈ తలంబ్రాలు అయోధ్య నుండి రావడంతో పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలు హాజరై గ్రామ శివారులో గల పెట్రోల్ బంక్ నుండి ఊరేగింపు ప్రారంభం కాగా మహిళలు పెద్ద సంఖ్యలో మంగళ హారతులతో స్వాగతం పలికి గ్రామంలోని వేణుగోపాల స్వామి దేవాలయం వరకు ర్యాలీ సాగింది. అనంతరం భక్తులు మాట్లాడుతూ అఖండ భారతవని ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తూ హిందువులంతా మహా యజ్ఞంగా భావించే ఆయోధ్యలో శ్రీరాముడు ఈనెల 22 న ప్రాణ ప్రతిష్ట కాబోతున్నడని, రాముని అక్షింతలు పంపించడం సంతోషదాయకమని అన్నారు. అంతే కాకుండా ఈ నెల 20 నుండి 24 వరకు ప్రతి ఒక్కరు వారి గృహం ముందు ఐదు రోజులు దీపాలు వెలిగించాలని, అయోధ్య మందిరంతో దేశం సుభిక్షంగా వర్ధిల్లుతుందని, నిత్యం రామ జపం చేస్తూ స్మరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జ్యోతి రమేష్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ పెద్ది మల్లారెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు ఆదిరెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఎల్.పి పదోన్నతి ఉత్తర్వుల అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఏ.ఎల్.పీ గని లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు పదోన్నతుల ఉత్తర్వులను ఏపీ.ఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ అధికారి కొలిపాక నాగేశ్వర్ రావు ల ఆదేశాల మేరకు శనివారం గని ఆవరణలో జరిగిన కార్యక్రమం నందు ఎస్ఓఎంలు కే. జనార్ధన్, కే.తిరుపతి ల చేతుల మీదుగా ఎస్ ఎల్ పి/ టైం బాండ్ ప్రమోషన్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీఏ ఏరియాలో 17 మంది ఉద్యోగులు అర్హత కలిగి ఉన్నారని వారికి ఉత్తర్వులు అందజేశామని తెలియజేశారు. ప్రతి సంవత్సరం జనవరి నెలలో టైం బాండ్ ప్రమోషన్స్ అందజేస్తున్నామని, అలాగే వీరికి రావలసిన ప్రయోజనాలను జనవరి నెల జీతం నుండి అందుతాయని, ఉద్యోగులు అంకితభావంతో పని చేయాలని తమ విధుల నందు నైపుణ్యాన్ని పెంచుకోవాలని అలాగే భద్రతను దృష్టిలో ఉంచుకొని పనిచేయాలని, సంస్థకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. అలాగే పదోన్నతులు పొందిన ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## గుండ్లపల్లి యువతకు టీ షర్టులు పంపిణీ

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామ యువకులకు టీ షర్టులు స్థానిక ఎంపిటిసి, గన్నేరువరం మండల ఎంపీటీసీల పోరం అధ్యక్షులు గూడెల్లి ఆంజనేయులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు చదువుతో పాటు క్రీడారంగంలో రాణించాలని,అంతేకాకుండా పౌర సమాజానికి ఉపయోగకరంగా ఉండాలనిఆయన కోరారు. వీరి వెంట బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు చింతల రవి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ గోదాదేవి రంగనాయకుల కళ్యాణం

**సూర్య, కోరుట్ల టౌన్.**



కోరుట్ల పట్టణంలోని శ్రీ సీతారామాలయంలో " శ్రీ గోదాదేవి రంగనాయకుల కళ్యాణం" వైభవంగా నిర్వహించారు. శ్రీ గోదాదేవి రంగనాయకుల మూర్తులను పల్లకీలో ఊరేగించి, ఆలయ ప్రాంగణంలో, వైభవోపేతంగా, వేద మంత్రాలతో వివాహం చేశారు. ఈ వివాహ మహోత్సహవంను భక్తులు నేత్రానందంతో,మంత్ర ముగ్ధులు అయినారు. కళ్యాణం తిలకించిన అనంతరం మహా అన్నదానంలో



భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామాలయం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి 12 వ వార్షిక బ్రహ్మోత్సవ పోస్టర్ ను శనివారం ఆ దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ సత్య నారాయణ, గ్రామ సర్పంచ్ బండ సుజాత కిషన్ రెడ్డి, రజిత పుల్లా రెడ్డి లతో పాటు గ్రామస్తులు ఆవిష్కరించారు.

## శ్రీ అయోధ్య రాముని అక్షింతలు ఇంటింటా పంపిణీ

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో అయోధ్య నుంచి వచ్చిన శ్రీ అయోధ్య రాముని అక్షింతలు ప్రతి ఇంటికి తిరిగి అయోధ్య రామ మందిర్ తీర్థ ట్రస్ట్ వారి అక్షింతలు పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు, హనుమాన్ భక్తులు మడిపల్లి గ్రామపంచాయతీ నుండి హనుమాన్ టెంపుల్ వరకు ఊరేగింపుగా వెళ్లారు. హనుమాన్ టెంపుల్ లో పూజలు చేసి ఇంటింటికి తిరిగి అయోధ్య రామ మందిర్ తీర్థ ట్రస్ట్ వారి అక్షింతలను ఇంటింటికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూగల పరుశరాములు, ఎంపీటీసీ నేరెళ్ల వసుంధర - వెంకన్న, ఉపసర్పంచ్ పోషిని సత్యనారాయణ, రామిడి సురేందర్ రెడ్డి, మూగల మొగిలి, ఎగ్గటి హరీష్, ఎగ్గటి శ్రీధర్, నాగపురి విక్రం, రమేష్ బాబు, పెద్దోజు రాజేష్, బండి రంజిత్, మంగ అశోక్, హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ బద్ధంగా గోదా కళ్యాణం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని క్రింది వాడలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ఆవరణలో ధనుర్మాసంలో భాగంగా శనివారం శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం వేద పండితులు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. రంగనాథ స్వామి గోదాదేవి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను అందంగా అలంకరింపజేసిన వేదికపై ఉంచి వేద పండితులు శ్రీధరాచార్యులు గోదా రంగనాథ స్వామి ల కళ్యాణాన్ని శాస్త్రృత్కంగా నిర్వహించారు. గోదా రంగనాథ స్వామి కళ్యాణ విశిష్టత గురించి ప్రాధాన్యత గురించి వివరించారు. కళ్యాణ అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



నిఖిలాచార్యులు, రామాచార్యులు, మాధవాచార్యులు, వెంకట నర్సయ్య, ధర్మకర్తలు చక్రధర్, శ్రవణ్, బుర్ర ఆగయ్య, అరుణ్ కుమార్, పుల్లూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ కళ్యాణమండపం పునరభివృద్ధి కి త్వరలో నిధులు మంజూరు

## - సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు



**సూర్య- కోరుట్ల**

కోరుట్ల పట్టణంలోని టి టి డి కళ్యాణ మండపం పునర అభివృద్ధికి త్వరలో నిధులు మంజూరీ చేయిస్తామని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. శనివారం పట్టణంలో నీ టీటీడీ కల్యాణ మండపాన్ని ఇంజనీరింగ్ దేవాదాయ మున్సిపల్ అధికారులతో కలిసి సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో జువ్వాడి రత్నాకర్ రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రిగా పనిచేసిన సమయంలో టి టి డి నిధులతో ఈ కళ్యాణ మండపం నిర్మించడం జరిగిందని ,అయితే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే ప్రస్తుతంఎమ్మెల్యే కళ్యాణమండపం నిరుపయోగంగా మారడానికి కారకులయ్యారని జువ్వాడి రత్నాకర్ రావు కు పేరు వస్తుందని ఆలోచనతోనే ఈ కళ్యాణమంటపాన్ని నిరుపయోగంగా మార్చారని జువ్వాడి కృష్ణారావు దూయబట్టరు తాము రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ను కలిసి త్వరలోనే ఈ కళ్యాణమండపం పునర అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయిస్తా మని తక్షణం వినియోగంలోకి వచ్చేలా చేస్తామని కృష్ణరావుఅన్నారు. ఈ కళ్యాణ మండపం ఉపయోగం లోకి వస్తే ప్రజలకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని వారికి సంబంధించిన పెళ్లిళ్లు ఇతర శుభ కార్యాలు తక్కువ ఖర్చుతో చేసుకోవచ్చని కృష్ణారావు అన్నారు. ఈ పర్యటనలో కృష్ణరావు వెంట దేవాదాయ శాఖ అధికారులు ,మున్సిపల్ అధికారులు ,ఇంజనీరింగ్ అధికారులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పి సత్యనారాయణ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ డిసిసి ప్రధాన కార్యదర్శి రాజోజు సదానంద చారి, పట్టణ కార్యదర్శి చిటిమెల్లి రంజిత్ గుప్త , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్ ,అంకం ప్రకాష్ ,విరవత్రిని దశరథం తదితరులు ఉన్నారు.

## మెల్విన్ జోన్స్‌కు ఘన నివాళి

**సూర్య- కోరుట్ల**



లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షుడు మెల్విన్ జోన్స్ జయంతి వేడుకలను లయన్స్ క్లబ్ ఆఫ్ కోరట్ల , కోటి నవ దుర్గ వారి ఆధ్వర్యంలో శనివారం, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు వనపర్తి చంద్ర మోహన్ మాట్లాడుతూ మెల్విన్ జోన్స్ అనబడే ఒక్క వ్యక్తితో ప్రారంభమైన లయన్స్ సేవా సంస్థ 1.4 మిలియన్ల సేవకులతో ప్రపంచవ్యాప్తంగా నిత్యం సామాజిక సేవలను చేయడం హర్షదాయకమని, మెల్విన్ జోన్స్ స్ఫూర్తితో 'నా కోసం కాదు, మీ కోసం' అంటూ మనందరం కొంత స్వార్థాన్ని వీడనాడి నిరుపేద అవసరార్థులకు అత్యవసర సేవలు అందించడానికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రెటరీ కుందారపు మహేందర్, ట్రేసరెర్ కొండ బత్తిని అనంత కృష్ణ ప్రసాద్, మహిళా క్లబ్ సెక్రెటరీ కుండారపు ప్రేమలత, క్లబ్ సీనియర్ నాయకులు గంద్ర దిలీప్ రావ్, గుంటుక చంద్ర ప్రకాష్, అల్లాడి ప్రవీణ్ కుమార్, ఏలిమిల్ల రామ్ నారాయణ, ఉషా కిరణ్ , చాప కిశోర్, మంచాల జగన్, ఏలేటి లక్ష్మారెడ్డి, కనపర్తి శ్రీనివాస్, పడాల నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గోదాదేవి కళ్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్ అడ్లూరిలక్ష్మణ్ కుమార్

**సూర్య ఎండపల్లి**



మండలంలోని గుళ్లకోట గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో శనివారం గోదాదేవి కళ్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. పూజారులు వారికి శాలువాతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## గాలిపటాల విక్రయ దుకాణాల తనిఖీ

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలో గాలిపటాల విక్రయ దుకాణాల్లో ఫారెస్ట్ అధికారులు శనివారం మఫ్టీ లో వెళ్లి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లో చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జగిత్యాల పట్టణంలోని పాత బస్టాండ్ లో గల దుకాణాల్లో నిర్వహించిన ఈ తనిఖీలో జగిత్యాల డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బి.అరుణ్ కుమార్, కల్లెడ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ హమీద్, వెల్దుర్తి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నవీన్ పాల్గొన్నారు.

## కుమ్మరి కుల సంఘ భవనానికి నిధులు మంజూరు చేసిన ఎంపీ అరవింద్

**సూర్య జగిత్యాల (అర్బన్)**



జగిత్యాల పట్టణంలోని 10వ వార్డ్ లింగంపేట్ కుమ్మరి కుల సంఘ భవనానికి నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ ఎంపీ లాడ్స్ నుండి మంజూరైన ప్రొసీడింగ్ కాపీని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇన్చార్జ్ బోగ శ్రావణి అందచేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి సిరికొండ రాజన్న, ఉపాధ్యక్షులు పవన్ సింగ్, గాదాసు రాజేందర్ మరియు కుమ్మరి సంఘ కార్యవర్గ సభ్యులు మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా పీఎస్ఆర్

**సూర్య ఎండపల్లి**



మండలంలోని పాత గూడూరు గ్రామానికి చెందిన రామిళ్ళ బాలయ్య శనివారం అనారోగ్యంతో మరణించగా ఇదే గ్రామంలో ఆపదలో అండగా ఉండే పొనుగోటి శ్రీనివాసరావు (బాపు)కు విషయం తెలియజేయగా తక్షణ సహాయంగా దహన సంస్కారాలకు 5000 రూపాయలు ఆర్థిక సహాయంగా పంపించారు. పి ఎస్ ఆర్ అభిమానులు మృతుని కుటుంబానికి అందజేశారు.

## వైభవంగా గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణోత్సవం

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల మండలం వెంకటా పూర్ గ్రామంలోనిల శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసం పురస్కరించుకొని శనివారం శ్రీ రంగనాథ స్వామి గోదాదేవి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది .ఆలయ అర్చకులు పురోహితుల వేద మంత్రోచరణ ల తో కన్నులపండువ గా కల్యాణోత్సవం జరిగింది. ఈ కళ్యాణోత్సవంలో పాల్గొన్న, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువాడి నరసింగ రావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు కళ్యాణ మహోత్సవం, లో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆ దేవుని కోరుకున్నట్లు తెలిపారు. కోరుట్ల వ్యవసాయమార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు బోయినపెల్లి సత్యనారాయణ రావు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కల్యాణోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీనాయకులు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పెరమాండ్ల సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, గ్రామ మాజీ ఉప సర్పంచ్ రవీందర్ రెడ్డి , రమేష్ భక్తులు పాల్గొన్నారు.




## మత్స్య పారిశ్రామిక సహకార సంఘ క్యాలెండరు ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జగిత్యాల నూతన సంవత్సర క్యాలండర్ ను జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జుంబర్థి రాజ్ కుమార్,మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గుమ్మల అంజయ్య ,కట్లకుంట శంకర్,ఆరుముళ్ల నర్సయ్య, జుంబర్తి లక్ష్మణ్, బింగీ రాజేశం, ఆరుముల్ల నరేష్, %ఖీజూ% డైరెక్టర్ అశోక్, పాక్స్ డైరెక్టర్ ఆరుముల్ల గంగారాం, నరసింహ, గుమ్మల శంకరయ్య, చిట్యాల గంగారాం, సుధీర్, అనిల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు



**సూర్య- కోరుట్ల**

లయన్స్ క్లబ్ కోరుట్ల, కోరుట్ల కోటి నవదుర్గ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ అల్లాడి శోభ -ప్రవీణ్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సంక్రాంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించగా అందంగా వేసిన ముగ్గులకు మొదటి బహుమతిగా ఎల్ఈడి టీవీ ని సిహెచ్ మేఘనకు అందించారు.రెండవ బహుమతిగా తావాసెట్ ఎం లావణ్య కు ,మూడో బహుమతి సిహెచ్ వెన్నెల కు తావాసెట్ ,నాలుగవ బహుమతి శ్రీనిధి కి హాట్ బాక్సు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య, క్లబ్ అధ్యక్షులు వనపర్తి రమ్య ,డాక్టర్ , స్వీటీ అనూప్ ,డాక్టర్ ప్రియాంక, డాక్టర్ అనురాధ ,శృతి, అల్లాడి శోభ , కుండారపు ప్రేమలత గుంటుక కవిత , కొండ బత్తిని రాధిక, చాప వందన ,ఆడెపు కమల, మంచాల రోజా రమణి ,కనపర్తి రమాదేవి, రుద్ర సుజాత, భారతి, రజిని, తదితరులు పాల్గొన్నారు.

## సమాజ శ్రేయస్సు లో జర్నలిస్ట్ ల పాత్ర కీలకం



**సూర్య మేడిపల్లి**

మేడిపల్లి మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో శనివారం రోజు ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ క్యాలెండర్ ను ఎస్ ఐ శ్యామ్ రాజ్ ఆవిష్కరించాడు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్యామ్ రాజ్ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్ట్ ల పాత్ర కీలకం అని అన్నాడు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ నోముల నరసింహా రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ మార్గం మహేష్,ప్రధాన కార్యదర్శి పుప్పాల రాం రెడ్డి,కార్యదర్శి నీలగిరి ప్రవీణ్,కోశాధికారి ఎదులాపురం దయాకర్,కార్యవర్గ సభ్యులు మామిడి ఆంజనేయులు,కుందారపు ప్రభాకర్,ఎండీ రఫీ,ఎండీ రహిం,గొడికె సాయికృష్ణ, బొంగోని మల్లేశం గౌడ్,చిరుమల్ల వజ్ర లింగం,దుమాల ప్రేమ కుమార్,మారంపెల్లి సురేష్,బక్కూరి నరేష్,పల్లికొండ గణేష్,పుల్లురి దేవయ్యలు పాల్గొన్నారు.

# పౌర హక్కుల సంఘం 50 ఏళ్ల కరపత్రం ఆవిష్కరణ

**సూర్య పెద్దపల్లి**

పౌర హక్కుల సంఘం అలుపెరుగని పోరాటాలు చేసిందని పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి తెలిపారు. పెద్దపల్లిలో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద శనివారం కరపత్రాలు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 వసంతాల ముగింపు సభలు ఈనెల 9,10 లలో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగునని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాలలో పౌర హక్కుల సంఘం గత ఐదు దశాబ్దాలుగా ప్రజల ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తూ ప్రజలు ఉద్యమించే హక్కు మీద ఏ రూపంలో దాడి చేసినా అణిచివేతను ప్రశ్నిస్తూ సమాజంలో వివిధ వర్గాల సమూహాల హక్కుల సాధన కోసం జరిపే పోరాటాలకు అండగా నిలిచిందన్నారు. ఎన్ కౌంటర్లకు వ్యతిరేకంగా పౌర హక్కుల సంఘం ఆవిర్భవించి ప్రజా సమస్యలు, కుల వివక్ష, సంఘటిత, అసంఘటిత కార్మికుల హక్కులకై



ఉద్యమిస్తోందని అన్నారు. ప్రకృతి వనరుల దోపిడికి వ్యతిరేకంగా పోరాడే ఆదివాసి ప్రజలకు అండగా ఉంటుందన్నారు. క్రూరమయిన మీసా, టాడా, పోటా చట్టాలతో ప్రభుత్వాలు ప్రజలపై పాశవిక నిర్బంధ రూపాన్ని మార్చి ఉపా చట్టాన్నీ క్రూరంగా సవరించి ఏందరో మేధావులు, హక్కులకార్యకర్తలను ఏళ్ల తరబడి రాజ్యం నిర్బంధిస్తోందని ఆరోపించారు. బీజేపీ అధికారంలో కొనసాగడానికి రాజకీయ, ప్రతిపక్ష పార్టీలపై ఎన్ ఐ ఏ, సిబిఐ, ఈడీ లాంటి దర్యాప్తు సంస్థలను బీజేపీ జేబు సంస్థలుగా మార్చి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని విమర్శించారు. హక్కుల కర్తవ్యం నిర్వహణలో భాగంగా సంస్థ ఆవిర్భవించిన 50 ఏళ్ల అయిన సందర్భంగా గత డిసెంబర్లో గుంటూరులో 50 వసంతాల ప్రారంభ సభ జరిగింది. ఈనెల 9, 10న జరిగే 50 వసంతాల ముగింపు సభకు ప్రజలు, ప్రజాస్వామిక వాదులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ పౌర హక్కుల సంఘం అధ్యక్షుడు శ్రీపతి రాజగోపాల్, ఉపాధ్యక్షులు నార వినోద్, ఈసి సభ్యులు బండారి రాజలింగయ్య, రెడ్డీ రాజుల సంపత్, బొంకూరి లక్ష్మణ్, యాదవనేని పర్వతాలు, విరసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వినర్ బాలసాని రాజయ్య, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వినర్ గుమ్మడి కొమురయ్య, రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, ప్రధాన కార్యదర్శి ఎరుకల రాజన్న, డి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కారెంగల సరేందర్, ప్రజా సంఘాల నాయకులు పులిపాక రవీందర్, ఓదెలు, గట్టయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.




## వ్యవసాయ బావిలోకి దూసుకెళ్లిన కారు

**.. ఒకరి మృతి... ముగ్గురు క్షేమం**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలోకి కారు దూసుకు వెళ్లిన ఘటనలో ఒకరు మృతి చెందగా ముగ్గురు క్షేమంగా బయట పడిన సంఘటన పెద్దపల్లి జిల్లా కేంద్రం శివారులో చోటుచేసుకుంది. శుక్రవారం అర్ధరాత్రి రెండు గంటల సమయంలో నిమ్మనపల్లి నుండి పెద్ద కలువలకు వెళ్తున్న టీ ఎస్ 10 ఈఎల్ 2029 అనే నంబర్ గల నెక్సా కారు అదుపుతప్పి వ్యవసాయ బావిలోకి దూసుకు వెళ్ళింది. ఈ ప్రమాదంలో రంగంపల్లికి చెందిన వినీత్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న గాదె అఖిల్, అల్లం బాల అనురోహిత్ రెడ్డి, సాయి లు బావిలో నుండి పైపు ద్వారా బయటికి వచ్చి క్షేమంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న పెద్దపల్లి ఎస్ఐ మల్లేష్ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## పతంగులు ఎగురవేసేటప్పుడు జాగ్రతలు పాటించాలి

**- ఎన్పీడిసిఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి.**

**సూర్య పెద్దపల్లి**

సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యుత్ వినియోగదారులు వారి పిల్లలు పతంగులు ఎగురవేసేటపుడు జాగ్రత్తలు పాటించాలని ఎన్పీడిసిఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి సూచించారు. ఈమేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ తీగలు, సెల్ ఫోన్ టవర్లు ఉన్న చోట గాలి పటాలు ఎగురవేయకూడదన్నారు. విద్యుత్ తీగలు, స్తంభాలు, చెట్లపై పతంగులు పడితే తీసుకునే ప్రయత్నం చేయకూడదని, రోడ్ల వెంట గాలి పటాల కోసం పరుగులు పెట్టవద్దని కోరారు. ప్రమాదాన్ని ప్రాణం మీదికి తెచ్చుకోకూడదని అన్నారు. ఇంటి డాబాలపై విద్యుత్ లైన్లు ఉన్న దగ్గర పతంగులు ఎట్టి పరిస్థితిలో ఎగురవేయకూడదని, విషయంలో తల్లిదండ్రులు, పెద్దవాళ్ళు పిల్లలు డాబాల మీదికి వెళ్లకుండా చూడాలని కోరారు. పతంగులు ఎగురవేసే సమయాల్లో అనుకోకుండా విద్యుత్ ప్రమాదాలు జరిగితే వెంటనే సంబంధిత విద్యుత్ అధికారులకు తెలియచేయాలని కోరారు.

## రైతులను మోసం చేసిన ఐకెపి సెంటర్లు రైస్ మిల్లర్ల చర్యలు తీసుకోవాలి

**- మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం సమర్పించిన రైతు నాయకుడు మూల పురుషోత్తం రెడ్డి**

**సూర్య మంథని రూరల్**



గత 2022 23 సంవత్సరం రభి, ఖరీఫ్ రెండు పంటల వరి ధాన్యం ఐకెపి సెంటర్ల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసి, తరుగు పేరుతో రైతుల డబ్బులు కాజేసి మోసం చేసిన రైస్ మిల్లర్లపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు మంథని నియోజకవర్గ రైతు నాయకుడు మూల పురుషోత్తం రెడ్డి శనివారం ఒక వినతిపత్రం సమర్పించారు. ఐకెపి సెంటర్ల ద్వారా కొనుగోలు చేసిన వరి ధాన్యానికి రైస్ మిల్ యజమానులు డబ్బులు ఇచ్చేటప్పుడు 40 కిలోల బస్తా కి 4 నుండి 6 కిలోల తరుగు పేరుతో డబ్బులు కట్ చేసి చెల్లించారని పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు. ఈ విషయంలో రైస్ మిల్లర్లు కుమ్మక్కై రైతుల నుండి లక్షల రూపాయలు దోచుకున్నారని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ హయంలో ఎన్ని రకాల నిరసనలు చేపట్టిన, ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు కష్టపడి చెమటోడ్చి పండించిన పంటను నిలువ దోపిడీ చేసిన అధికారులు ఐకెపి సెంటర్లపై తగు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఐకెపి సెంటర్లలో ట్రక్కు షీట్లు ద్వారా రైతులకు డబ్బులు చెల్లించాలని ఆయన మంత్రికి సమర్పించిన వినతి పత్రంలో కోరారు.

## మంత్రి చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ఐటీ శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శనివారం తన క్యాంప్ ఆఫీస్ లో నూతన సంవత్సర క్యాలెండర్స్ ను ఆవిష్కరించారు. మాజీ కొండగట్టు ఆలయ డైరెక్టర్, సౌత్ జోన్ సెస్టోబాల్ చైర్మన్ జక్కుల దామోదర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మైనారిటీ జిల్లా అధ్యక్షుడు అక్బర్ అలీ, మాజీ ఎంపీపీ బెల్లంకొండ విజేందర్ రెడ్డి, వెంకట్రావుపల్లి సర్పంచ్ చాట్ల సదానందం, కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి యాదగిరి తిరుపతి, రేషవెల్ కేశవులు, సిలారపు లక్ష్మణ్, సల్లావుద్దీన్, పోగుల వీరారెడ్డి, సెస్టోబాల్ ప్రధాన కార్యదర్శి ఓదెలు యాదవ్, రెఫరీ బోర్డ్ చైర్మన్ సత్యనారాయణ, ప్రశాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సిఅండ్ఎండి బలరాం ని మర్యాదపూర్వకంగా కలిసిన జీఎంలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



**02 :** సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ని శనివారం వారి క్యాంపు కార్యాలయం నందు ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు, ఏపీఏ జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి బోకే అందించారు. ఆర్జీ-3 ఏరియాలోని భూ సేకరణకు సంబంధించిన విషయాలపై చర్చించి, గనుల ఉత్పత్తి వివరాలను తెలియపరిచారు. ఈ సందర్భంగా సిఅండ్ఎండి ఎన్.బలరాం స్పందిస్తూ భూసేకరణ విషయాలపై సంబంధిత అధికారులకు తెలియపరుస్తానని, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించుటకు తగిన చర్యలను చేపట్టాలని సూచించారు. అనంతరం ఏ.పీ. ఏ జీ.ఎం. శ్రీ కే.వెంకటేశ్వర్లు కలిసి ఏ.ఎల్.పీ. గని సంబంధించిన వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి కొలిపాక నాగేశ్వరరావు, ఏరియా సేఫ్టీ అధికారి సిహెచ్. వెంకటరమణ, సీనియర్ ఎస్టేట్స్ అధికారి కె. ఐలయ్య, ఏరియా సెక్యూరిటీ అధికారి ఇనుగాల లక్ష్మీనారాయణ లతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పంపు సెట్‌లకు జియో-ట్యాగింగ్ అవాస్తవం

**సూర్య పెద్దపల్లి**

వ్యవసాయ పంపు సెట్ ల జియో టాగింగ్ చేస్తున్నారని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం అవాస్తవమని ఎన్పీడిసిఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్పీడీసీఎల్ పరిధిలో వ్యవసాయ పంపు సెట్లకు జియో టాగింగ్ చేయడం లేదని పేర్కొన్నారు. అసత్య ప్రచారాలను రైతులు నమ్మవద్దని తెలిపారు. తప్పుడు ప్రచారాలను ఆయన ఖండించారు.

## బయలాజికల్ ఫోరం క్యాలెండర్ ఆవిష్కరణ



**సూర్య పెద్దపల్లి**

తెలంగాణ బయలాజికల్ సైన్స్ ఫోరం పెద్దపల్లి జిల్లా శాఖ 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లా విద్యాధికారి మాధవి ఆవిష్కరించారు. ఉపాధ్యాయ సంఘం నాయకులకు క్యాలెండర్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు డాక్టర్ పిఎం షేక్, ఐ. విజయ్ కుమార్, సిహెచ్ మల్లేష్ గౌడ్, కవిత, అజీముద్దీన్, పెద్దపెల్లి జిల్లా జీవశాస్త్ర ఫోరం అధ్యక్షులు గూళ్ళ అంజన్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం నరేష్, అసోసియేట్ అధ్యక్షులు కృష్ణ మోహన మూర్తి, మహిళ ఉపాధ్యక్షురాలు పరిమళాదేవి, కోశాధికారి జి దేవేందర్, మీడియా సెక్రెటరీ మహిపాల్ రెడ్డి, రాజు, రాములు, జీవశాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పార్ట్ టైం ఉద్యోగుల సమస్యలపై మంత్రి శ్రీధర్ బాబుకు వినతి

**సూర్య మంథని**

తెలంగాణ గురుకుల పార్ట్ టైం టీచర్ల సమస్యలు పరిష్కరించాలని పార్ట్ టైం టీచర్లు మంత్రి శ్రీధర్ ఈబాబుకు వినతిపత్రం సమర్పించారు. శనివారం మంథని పట్టణం మంత్రి క్యాంపు కార్యాలయంలో ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును తెలంగాణ గురుకుల పార్ట్ టైం టీచర్లు మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించారు. పార్ట్ టైం టీచర్ల సమస్యలు తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గురుకుల పార్ట్ టైం టీచర్లు భోగే రమేష్, సుందిళ్ల సురేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ఏరియా-1 లో పర్యటించిన సింగరేణి సీఅండ్ఎండి

## - కార్మికులతో కలిసి టిఫిన్ చేసిన సింగరేణి బిగ్ బాస్

**సూర్య-గోదావరిఖని:**



ఇక్కడి సింగరేణి కాలరీస్ కు చెందిన రామగుండం ఏరియా-1 లో శనివారం ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం విస్తృతంగా పర్యటించారు. సీఅండ్ఎండిగా అదనపు బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటిసారిగా ఇక్కడికి వచ్చిన .బలరాం కు ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జిడికె-2 ఇంక్లైన్ భూగర్భ గని లోకి వెళ్లి అక్కడ బొగ్గు ఉత్పత్తి, రక్షణ చర్యల పై



కార్మికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్మికులతో కలిసి క్యాంటీన్ లో అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా సిఅండ్ఎండి మాట్లాడుతూ కార్మికులు కలిసి కట్టుగా రక్షణతో కూడిన నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని, రక్షణ విషయంలో ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్మికులకు శాశ్వత త్రాగు నీరు అందించేందుకు త్వరలో రాపిడ్ గ్రావిటి ఫిల్టర్ నిర్మాణానికి భూమి పూజ చేసుకోవడం జరిగిందని చెప్పారు. అనంతరం రామగుండం రీజియన్ పరిధిలోని ఆయా ఏరియా జిఎం లకు బొగ్గు ఉత్పత్తి మెరుగు పరుచుకునేందుకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. సంస్థ యొక్క ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి మ్యాపుల ద్వారా చర్చించారు. నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడానికి ఉద్యోగులు కృషి చేయాలనీ అన్నారు. రామగుండం ఏరియా-1, 2, 3, ఏఎల్పి, శ్రీరాంపూర్ ఏరియాల జిఎం లతో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను సిఅండ్ఎండి తెలుసుకున్నారు. ఆయన వెంట పర్సనల్ జిఎం (ఐ.ఆర్.పిఎం) బి.హనుమంతు రావు, ఆర్జీ-2 జనరల్ మేనేజర్ ఎల్.వి.సూర్యనారాయణ, ఆర్జీ-3 జిఎం ఎన్.సుధాకర రావు, ఏపీపీ జిఎం కె.వెంకటేశ్వర్లు, శ్రీరాం పూర్ ఏరియ జిఎం సంజీవ రెడ్డి, రీజియన్ సేఫ్టీ జిఎం ఎస్.సాంబయ్య, ఎస్ఓటు జిఎం రాం మోహన్, ఏజీఎం (పర్సనల్) లక్ష్మి నారాయణ ఉన్నారు.

# నేడు మండలంలో ఎమ్మెల్యే శ్రీనివాస్ పర్యటన

**సూర్య - కథలాపూర్**



మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృతజ్ఞత ర్యాలీ లో పాల్గొంటారని శనివారం కార్యవర్గ సభ్యుడు తొట్ల అంజయ్య తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచి తొలి సారిగా గంభీర్ పూర్, బొమ్మెన గ్రామాల్లో పర్యటిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు పాల్గొని కృతజ్ఞత ర్యాలీ ని విజయ వంతం చేయాలని కోరారు.

# నేటి నుండి రంగనాయకుల గుట్ట వద్ద సంక్రాంతి సంబరాలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట వద్ద గల పాటిమీద ఆంజనేయస్వామి దేవాలయం వద్ద ఈనెల 14వ తేదీ ఆదివారం నుండి సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు తిరునగరి తిరుమలేష్ తెలిపారు. ఆదివారం భోగి పండుగను పురస్కరించుకొని దేవాలయంలో వద్ద సాయంత్రం బండ్లు తిరుగుతాయని, సోమవారం మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకొని స్వామివారికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆయన తెలిపారు.

# ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు

**సూర్య, వీణవంక:**

ఈనెల 5 వ తేదీన రాత్రి వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఇట్టవేణి భాగ్య లక్ష్మీ (40) భర్త సమ్మయ్య తమ బైక్ (టిఎస్ 02 ఈకె 3427) పై జమ్మికుంట నుండి రెడ్డిపల్లికి వస్తుండగా మార్గమధ్యలో రెడ్డిపల్లి బస్ స్టాండ్ సమీపంలో ట్రాక్టర్ డ్రైవర్ పోతుల నరేందర్ ట్రాక్టర్ ట్రాయిలర్ (%ూ% 02 యుడి 7441) ను డ్రైవర్ రోడ్డు మీద ఎలాంటి జాగ్రత్తలు, సిగ్నల్స్ గాని పెట్టకుండా పార్క్ చేశాడు. ఇదిలా ఉండగా ఇట్టవేణి సమ్మయ్య చీకటిలో ట్రాక్టర్ ట్రాయిలర్ కనపడక పోవడంతో తగిలి తలకు బలమైన గాయాలు అయ్యాయి. కాగా ఆసుపత్రి నుండి డిశ్చార్జి అయ్యి శనివారం వారు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా డ్రైవర్ పోతుల నరేందర్ పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ వంశీకృష్ణ తెలిపారు.

# అనుమానాస్పదంగా తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ చేయండి.

## - ఎస్ ఐ కిరణ్ కుమార్

**సూర్య - కథలాపూర్**



గ్రామాల్లో అనుమానాస్పదంగా తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై నిఘా పెట్టి 100 డయల్ కు గానీ పోలీస్ స్టేషన్ కు గానీ సమాచారం ఇవ్వాలని ఎస్ ఐ కిరణ్ కుమార్ అన్నారు. శనివారం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.జిల్లా ఎస్ పి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు దూర ప్రాంతాలకు వెళ్లే వారు తమ ఇంటి చిరునామా ను పోలీస్ స్టేషన్ అధికారులకు తెలపాలని, ఇంట్లో ఉన్న నగదు, విలువైన బంగారు నగలను బ్యాంకు లాకర్లో భద్రపరచుకోవాలని,తమ వెంట తీసుకెళ్లాలనీ తెలిపారు. ఊరు వెళ్లే టపుడు పక్క ఇంటి వారికి చెప్పి వెళ్లాలని, ఇంట్లో ఒక గదిలో కరెంట్ లైటు వేసి ఉంచాలని అన్నారు.ఆరు బయట వాహనాలకు హ్యాండిల్ లాక్ తో పాటు వీల్ లాక్ చేసుకోవాలని సూచించారు. కొత్త వ్యక్తుల తో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# వైభవంగా గోదా రంగనాయకుల కళ్యాణం

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని సుద్దాల లో శ్రీ చెన్న కేశవస్వామి ఆలయంలో శనివారం శ్రీగోదారంగనాయకుల కళ్యాణ మహోత్సవా న్ని అర్చకుడు మంగళగిరి లక్ష్మయ్య ఆధ్వర్యం లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, దేవతామూర్తులకు పట్టువస్త్రాలు సమర్పించి అంగరంగవైభవంగా కల్యాణోత్సవాన్ని నిర్వహించినట్లు అర్చకులు తెలిపారు. సర్పంచ్ ఉప్పుల దేవలక్ష్మి శంకర్, ఎంపీటీసీ కాశావేని మమత మహేష్ పాల్గొని అమ్మవారికి అభిషేకం, కుంకుమ అర్చన నిర్వహించారు. అనంతరం స్వామి ఉత్సవమూర్తులను అలంకరించి వేదికపై ఆసీనులను చేసి కనులపండుగగా కల్యాణం జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

# నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించాలి

## -ఏ. ఎల్.పి గనిని సందర్శించిన డైరెక్టర్

**సూర్య సెంటినరీ కాలనీ**



నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించాలని డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎన్. వి.కె. శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన ఏ ఎల్ పి గనిని సందర్శించి, ఏపీపీ జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు తోపాటు ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో లాంగ్ వాల్ లోని పోటీ పనులు ముందుకు సాగేలా తగిన చర్యలు చేపట్టి, నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించుట కొరకు తగిన చర్యలను, ప్రణాళికలను రూపొందించుకోవాలని, భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలని సంబంధిత అధికారులకు పలు సలహాలు,సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ కే. సీతారామం, ఎస్ ఓ టు జిఎం డి. బైద్య, ప్రాజెక్ట్ అధికారి కే .నాగేశ్వరరావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ టి. రఘురాం, ఎస్ఓఎం కె. జనార్దన్, సేఫ్టీ ఆఫీసర్ ఎం. రమేష్ లతోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన మంత్రి ఫోటో

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి ఫోటో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కలవచర్ల లో జరిగిన గ్రామపంచాయతీ భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబుకు సర్పంచ్ గంట పద్మ వెంకటరమణారెడ్డి ఫోటోను బహూకరించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా ఈ ఫోటో కనబడింది. 2018వ సంవత్సరంలో ఎలక్షన్స్ లో గెలిచిన తర్వాత మొదటిసారిగా కలవచర్ల గ్రామానికి వచ్చినప్పుడు హనుమాన్ టెంపుల్ దగ్గర పూజా కార్యక్రమంలో దిగిన ఫోటో ను మళ్లీ తిరిగి 2024 వ సంవత్సరంలో గెలిచి మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత మొట్టమొదటిసారి జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో క్లాత్ మీద చేతితో వేసిన డ్రాయింగ్ నిలిఅందివ్వడం తో ప్రత్యేక ఆకర్షణ నిలిచింది. దీనిని జివిఆర్ సేన సభ్యులు మేకల మారుతి తన మిత్రులు డిజైనర్ సరిత రూపొందించడం జరిగింది.

# వ్యవసాయ పంపు సెట్లకు జియో ట్యాగింగ్ లేదు-డివిజనల్ ఇంజనీర్ తిరుపతి

**సూర్య,కోరుట్ల టౌన్**

వ్యవసాయ పంపు సెట్లకు జియో ట్యాగింగ్ లేదని మెటుపల్లి డివిజనల్ ఇంజనీర్ పి.తిరుపతి అన్నారు. శనివారం కోరుట్లలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ వినియోగదారులు ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దని, అసత్య ప్రచారాలు నమ్మవద్దని అన్నారు. కేవలం సబ్ స్టేషన్ పరిధిలోగల 11కెవి ఫీడర్లపై నియంత్రికలు మాత్రమే అనుసంధానం చేయడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ పంపు సెట్లకు ఎలాంటి జియో ట్యగింగ్ చేయడం లేదని ఆయన స్పష్టం చేశారు. గతంలో ప్రారంభించిన 2021 నుండి ట్రాన్సార్మర్ ల మ్యాపింగ్ ప్రక్రియ మాత్రమే చేపట్టడం జరిగిందని తెలిపారు.

# ఇంటింటికి శ్రీరాముని అక్షింతల పంపిణీ

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని పలు వార్డుల్లో విశ్వహిందూ పరిషత్ నాయకులు, సభ్యులు అయోధ్య శ్రీరాముని అక్షింతలను ఇంటింటికీ తిరిగి మహిళలకు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా అక్షింతలతో పాటు అయోధ్య దేవాలయం ఫోటోలు అందజేస్తున్నారు. జనవరి 22న రామాలయ ప్రారంభోత్సవం రోజు చేయవలసిన కార్యక్రమాలను వారికి వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో విద్యానంద్, పలువురు రామభక్తులు పాల్గొన్నారు.

# శబరిమలై కి తరలిన అయ్యప్ప స్వాములు

**సూర్య సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామం నుండి కొంత మంది అయ్యప్ప మాల ధరించిన స్వాములు శబరిమలై కి తరలివెళ్లారు. మాల విరమణ కోసం గ్రామంలోని కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శబరిమలై కి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తు బాగుంటుంది

## - సీనియర్ జర్నలిస్టు కొమురోజు చంద్రమోహన్

**సూర్య మంథని రూరల్**



యువకులు క్రీడల్లో నైపుణ్యం సాధిస్తే వారి భవిష్యత్తు బాగుంటుందని సీనియర్ జర్నలిస్టు కొమురోజు. చంద్రమోహన్ అన్నారు. శనివారం మంథని మండలం సూరయ్యపల్లి గ్రామంలో ప్రారంభమైన ఎస్ పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం క్రీడల పట్ల యువకుల్లో ఆసక్తి పెరుగుతుందని, అందుకు అనుగుణంగా జిల్లాస్థాయి జూన్ వస్థాయి రాష్ట్రస్థాయి క్రీడలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. క్రీడాకారులు ఒక గోల్ ఏర్పాటు చేసుకొని రాష్ట్ర స్థాయి వెళితే మంచి ఉద్యోగంతో పాటు వారి భవిష్యత్తుకు బాటలు వేసుకున్న వాళ్ళు అవుతారు అన్నారు. ఈ టోర్నమెంట్ లో నాలుగు జట్లు పాల్గొంటున్నాయి. ఎస్ పి ఎల్ టోర్నమెంట్ ఇది ఆరోవదిగా నిర్వాహకులు తెలిపారు. ఈ టోర్నమెంట్ లో ఆర్ల.బాపు 11, తాడూరి శంకర్ గౌడ్ 11, ఆకుల బ్రదర్స్ 11, తుండ్ల బ్రదర్స్ 11 పాల్గొనగా మొదటి మ్యాచ్ లో ఆర్ల బాపు 11 జట్టు ఆకుల బ్రదర్స్ 11 పై విజయం సాధించింది. ఈ క్రీడలను సీనియర్ జర్నలిస్టులు కొమురోజు చంద్రమోహన్,ఆర్ల.బాపు, మహా వాది సతీష్ కుమార్ ప్రారంభించగా ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీమని పుష్ప వెంకటస్వామి,మాజీ సర్పంచ్ ఆకుల కిరణ్, ఉప సర్పంచ్ రాజిరెడ్డి, వార్డు సభ్యులు రౌతు నరేష్,సుంకరి శంకర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# పేకాటరాయుళ్ల అరెస్ట్

**సూర్య- కోరుట్ల**

పట్టణ శివారులోని మెట్పల్లి రోడ్డులో గల సిద్ధి వినాయక కళా ఆర్ట్స్ లో శనివారం రాత్రి 12 మంది పేకాట ఆడుతుండగా పక్క సమాచారం మేరకు ,కోరుట్ల ఎస్సై కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పేకాట స్థావరంపై దాడి జరిపి ,వారి నుండి 39వేల 360 రూపాయల నగదును స్వాధీనం చేసుకుని ,వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పూర్వవైభవం

**- కటకం మృత్యుంజయం**

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల నుండి అక్రమ ఇసుక రవాణా కు అధికారులే బాధ్యత వహించాల్సి వస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కటక మృత్యుంజయం అన్నారు. అధికారులు అండ దండలతోనే ఇసుక ప్రక్క జిల్లాలకు వెళుతుందని ఆరోపించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కటకం మృత్యుంజయ మాట్లాడుతూ రాష్ట్రాన్ని గత ప్రభుత్వం రావణ కాష్టంల చేసిందని, ఉన్న వనరుల న్నీ దోచుకుపోయారని ఆరోపించారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు పూర్వ వైభవం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. బిఆర్ఎస్ నేతలు ఇంకా అధికారంలోనే ఉన్నామనే భ్రమలో ఇష్టం వచ్చిన ట్టు మాట్లాడుతున్నారని, రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కేటీఆర్ ప్రాతినిధ్యం వహించిన సిరిసిల్లలో అవినీతి జరిగిందన్నారు. ఇసుకతో పాటు బండల్ని కూడా అమ్ముకు న్నారని, బావుపేట ప్రాంతంలో 150 కి పైగా అక్రమ స్టోన్ క్రషర్లు ఏర్పాటు చేసి కంకరను అనుకుం టున్నారని ఆరోపించారు. అక్రమ ఇసుక అక్రమ రవాణా పై అధికారులు కొరడా జూలిపించా లని లేకుంటే దాని వెనుక వారి ప్రమేయం ఉందని అర్థమవు తుందని అన్నారు. ప్రభుత్వాలు మారాయని ఇప్పటికైనా అధికారులు కూడా తమ ప్రవర్తనను మార్చుకోవాలని మృత్యుంజయం హితవు పలికారు. ఈ విలేకరుల సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, కల్లూరి చందన, ఎండి గౌస్, దొమ్మాటి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.




## అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన వ్యక్తి

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండల కేంద్రానికి చెందిన పుల్లరి ఆంజనేయులు 47 ఉపాధి నిమిత్తం రోజు సిరిసిల్లలో సాంచెలు నడపడానికి వెళ్లి వచ్చేవాడు. పనిచేసుకుంటూ సిరిసిల్లలో గుల్ ఫారం కల్లుకి అలవాటు పడి రోజు పని అయిపోయిన తర్వాత తాగి ఇంటికి వచ్చేవాడు యధావిధిగా పని ముగించుకొని 11 వ తేదిన కల్లు తాగేసి ఇంటికి అందాద 7:30 గంటలకు వచ్చాడు బట్టలు చేంజ్ చేసుకున్న తర్వాత బయటికి వెళ్లినాడు అని ఇంట్లో వాళ్ళు అనుకున్నారు తిరిగి రాకపోయేసరికి ఆరోజు రాత్రి మరుసటి రోజు చుట్టు ప్రక్కల గ్రామాలలో వెతికారు. ఏక్కడ ఆచూకీ దొరకలేదు శనివారం ఉదయం దాదాపు 9 గంటల సమయంలో ఇంటిలో సాద బావిలో దుర్వాసన రావడంతో అందులోకి చూసేసరికి బావిలో శవమై తేలాడు. మృతునికి భార్య, కూతురు, కొడుకు ఉన్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ సీఐ కృష్ణకుమార్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఆస్పత్రికి తరలించారు. సీఐ వెంట హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య సిబ్బంది రామస్వామి మురళీమోహన్ గంగారం ఉన్నారు.

## మండల స్వర్ణకార సంఘ అధ్యక్షులుగా వేగ్గళం రాధాకిషన్.

**సూర్య. ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండల స్వర్ణ కారుల సంఘం నూతన కమిటీ ఎకగ్రీవంగా శనివారం ఎన్నికైంది. అధ్యక్షులుగా వేగ్గళం రాధా కిషన్, ప్రధాన కార్యదర్శి గా వేగ్గళం బాలనాగాచారి, కోశాధికారి గా వేగ్గళం శంకర్, ఉపాధ్యక్షులుగా అనుపురం చీరంజీవి చారి, వేలుసోజు వెంకటేష్, వేగ్గళం పరిపూర్ణ చారి, గౌరవ అధ్యక్షులు గా ఎర్రోజు చంద్ర శేఖర్, సలహా దారులు గా చిలుముల శ్రీనివాస్, ఎర్రోజు రవీంద్ర చారి, కలికోట రవీంద్ర చారి, ఎర్రోజు సత్యనారాయణ లు ఎన్నికయ్యారు. వివిధ గ్రామాల స్వర్ణకార సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి కొనసాగుతున్న వలసలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో తంగళ్ళపల్లి మండలం లోని నర్సింలపల్లె, రామచంద్రపురం, జిల్లాల, మల్లాపురం, బస్వాపూర్ నుండి 200 మంది బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, రైతులు, యువకులు కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో జెడ్పిటిసి పుర్మాని మంజుల లింగారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వైద్య శివప్రసాద్, మునిగల రాజు, మల్లేశం యాదవ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక పండుగలు

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య బోయినపల్లి**



గంగాధర మండలం మధుర నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ కోదండ సీతారామస్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ గోధా రంగనాయక స్వామి కళ్యాణోత్స వంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు సాదర స్వాగతం పలికారు. కాగా ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గం ప్రజలు సంక్రాంతి పండుగను సుఖ సంతోషాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట మండల బిజెపి అధ్యక్షులుగా కొత్త శ్రీనివాస్ రెడ్డి

**సూర్య. ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గా నర్సక్కపేట గ్రామానికి చెందిన కొత్త శ్రీనివాస్ రెడ్డి ని నియమిస్తూ బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామ కృష్ణ శనివారం ప్రకటన తెలిపారు. శ్రీనివాస్ రెడ్డి గత పదేళ్లుగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొవడం, సీనియర్ నాయకుని గా అనుభవం ఉన్నందున మండల పార్టీ అధ్యక్షుని గా నియమించగా, తన పై నమ్మకంఉండడం పట్ల పార్టీ మరింత బలోపేతం చేస్తానని తెలుపుతూ ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ప్రతాప రామ కృష్ణ కు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత శ్రీకాంత్ కు మాజీ ఎంపి పరమార్శ

**- అధైర్యపడొద్దు-మెరుగైన వైద్యానికి కృషి చేస్తా.బోయినపల్లి వినోద్.**

**సూర్య. ఇల్లంతకుంట.**



మండల కేంద్రమైన ఇల్లంతకుంటకు చెందిన రొడ్డ శ్రీకాంత్ ను కరీంనగర్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ శనివారం పరామర్శించారు. రొడ్డ శ్రీకాంత్ అనే ఆర్ఎంపీ వైద్యుడు గత ఐదు నెలల క్రితం పిస్తుల ఆపరేషన్ చేయించుకుని ఆపరేషన్ వికటించి మూత్రనాళం ఆపరేషన్ కోసం మళ్ళీ ?8లక్షల వరకు ఖర్చు అవుతుండటంతో ఆపరేషన్ చేయించుకుందామంటే చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో మంచానికే పరిమితమయ్యాడు. విషయం తెలుసుకున్న కరీంనగర్ మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్ పరమార్శించారు. వెంటనే స్పందించి యశోద వైద్యులతో మాట్లాడి ఆపరేషన్ చేయాలని, మానవత దృక్పథంతో చూడాలని సూచించారు. ఈనెల 17 న శ్రీకాంత్ ఆపరేషన్ కు ఏర్పాట్లు చేయాలన్నారు. అధైర్యపడొద్దు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జడ్పి వైస్ చైర్మన్ సిద్ధం వేణు, వైస్ ఎంపిపి సుధగోని శ్రీనాథ్ గౌడ్, మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లే నర్సింహారెడ్డి, ఎంపిటిసి ఓగ్గ నర్సయ్య యాదవ్, తిరుపతి, మీసరగండ్ల అనీల్ కూమర్, మహేందర్, తదితరులున్నారు.

## రాజన్న సేవలో ప్రముఖులు

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఇరువురు ప్రముఖులు వేర్వేరు సమయాల్లో ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. దేవాదాయ శాఖ కమిషర్ అనిల్ కుమార్, ఉన్నత విద్యా మండలి చైర్మన్ లింబాద్రి, సీఐడి ఎస్పీ రామిరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు.

## అయోధ్య శ్రీ రామ జన్మభూమి అక్షింతల వితరణ

**సూర్య బోయినపల్లి 03**



అయోధ్య శ్రీ రామ జన్మభూమి అక్షింతల వితరణ కార్యక్రమన్ని బోయినపల్లి మండలం మానువాడ లో నిర్వహించారు. శ్రీ రామ భక్తులు ఇంటింటికి తిరుగుతూ అక్షింతలను అందజేశారు. గ్రామ ప్రజలు మంగళ హారతులతో స్వాగతం పలికి అక్షింతలను స్వికరించారు. అక్షింతలను ఇంట్లో పసుపు తొ కలిపి భద్ర పరుచుకోవాలని కోరారు. 22 వ తేదీన అయోధ్యా లో రాముడి ప్రతిష్టపన జరిగిన అనంతరం అక్షింతలను ఆశీర్వచనంగా తీసుకోవాలని అలాగే ఇంటిముందు దీపాలతో అలంకరించాలని కోరారు. రామ భక్తులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## పశువుల గడ్డి వాము దగ్ధం

**సూర్య ముస్తాబాద్**



ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన జంగము శంకర్ అనే రైతు పొలము వద్ద గడ్డి వామును ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి పది గంటల సమయంలో గడ్డి వామును దగ్ధం చేసి వెళ్లారని, 15పశువులు మేసే గడ్డిని ఇలా దగ్ధం చేయడము చాలా బాధాకరమని జంగము శంకర్ అన్నారు.

## ఇంటింటికి అయోధ్య రామయ్య అక్షింతలు వితరణ

**సూర్య బోయినపల్లి**

అయోధ్య భవ్య రామ మందిరములో జనవరి 22వ రోజు శ్రీ సీతారామచంద్ర స్వామి ప్రాణ ప్రతిష్ట కార్యక్రము సందర్భంగా రాములవారి అక్షింతలు బోయిన్పల్లి మండలం రత్నంపేట గ్రామంలో శనివారం రోజు ఇంటింటికి తిరిగి అక్షింతలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రంగి రేణుక తిరుపతి, శ్రీనివాస్ ,కోటి ,కిరణ్ ,వెంకటేష్, కమలాకర్ ,సాయి దిలీప్, రామ భక్తులు పిల్లలు పాల్గొన్నారు.



# సాధ్యం కాని హామీల పునాదిపై కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

**- ఐదేళ్లుగా ఎంపి బండి సంజయ్ అభివృద్ధి ఏం చేశాడు. - కరీంనగర్ మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్.**
**- కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే ప్రజల తిరుగుబాటు తప్పదు. - కొత్త జిల్లాల మార్పు అంటే ఊరుకోం.**

సూర్య, ఇల్లంతకుంట..02..



అబద్ధాల, ఆచరణ సాధ్యం కానీ హామీల పునాది పై కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని కరీంనగర్ మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రం లో బి ఆర్ ఏస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరై వినోద్ కుమార్ మాట్లాడుతూ బి ఆర్ ఏస్ కార్యకర్తలు దైర్యంగా వుండి, అబద్ధలా పునాదుల పై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటైందని,సాధ్యం కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని, తెలంగాణ లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు రైతులకు రైతు బంధు డబ్బులు జమ చేసేందుకు రూ.7700 ల కోట్లు నిధులు కేటాయిస్తే ఇవ్వాల్సిన రైతు బంధు నిలిపి వేసి ఉద్యోగులకు జీతాలు ఇచ్చామని సి ఎం రేవంత్ రెడ్డి మాట్లాడినారని, రైతులను ఎందుకు విస్మరించారో కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. యాసంగి పంటకు రైతులకు ఇస్తామన్న బోనస్ ఎప్రిల్,మే మాసాల్లో ఇవ్వాలన్నారు.ప్రాజెక్టుల సామర్థ్యం పెరగడంతోనే అంచనా వ్యయం పెరిగిందని తెలిపారు. కరీంనగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి కోసం నిరంతరం శ్రమించామని పనులు కూడా వేగవంతంగా కొనసాగాయన్నారు. గత ఐదేళ్ల పాలన కాలంలో పొన్నం ప్రభాకర్ రైల్వే ప్రాజెక్టు కోసం నిధులు తేలేదని,తాను 2014లో ఎంపీగా గెలిచి కరీంనగర్ కు ?వెయ్యి కోట్లతో స్మార్ట్ సిటీ తీసుకొచ్చానన్నారు. ప్రబండి సంజయ్ ఐదేళ్ల కాలంలో ఎంపీగా ఉండి ఏం అభివృద్ధి చేశాడో ప్రజలే గ్రహిస్తున్నారన్నారు. తెలంగాణ ఉద్యమంలో బండి సంజయ్ ఎన్నడూ గొంతెత్తి మాట్లాడలేదని,పార్లమెంట్ లో విభజన హామీల అమలు కోసం ప్రశ్నించే గొంతునయ్యానన్నారు. తెలంగాణలో విద్యుత్ ఉత్పత్తి, ఇరిగేషన్ ప్రాజెక్టులు, కాల్వల నిర్మాణం కోసమే అప్పులు చేశాము.కేసీఆర్ సీఎం అయ్యాక తెలంగాణ లో 26వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అయిందని తెలిపారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజ మని, ఎట్టి పరిస్థితుల్లోనూ తలవంచే ప్రసక్తే లేదని, బలమైన ప్రతిపక్షంగా నిలబడి అధికారపక్షంపై పోరాటం చేయడం జరుగుతుం దన్నారు. కేంద్రంలో పదేళ్ల కాలంగా ప్రధానిగా నరేంద్రమోదీ ఉన్నారని 2014 నుంచి 2019 వరకు తాను కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా ఉన్న సమయంలో సీఎం కేసీఆర్ చర్చించి కరీంనగర్ స్మార్ట్ సిటీ కోసం వెయ్యి కోట్లు తీసుకొచ్చి కరీంనగర్ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. మానేరు రివర్ ఫ్రంట్ తో పాటు కేబుల్ బ్రిడ్జి ఏర్పాటు, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 4 మెడికల్ కళాశాలలు ఏర్పాటు చెయడం బి ఆర్ ఏస్ పార్టీ ప్రభుత్వందే నన్నారు.కరీంనగర్ గడ్డ పై బి ఆర్ ఏస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనాథ్ గౌడ్, సెస్ డైరెక్టర్ రవిందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ మామిడి సంజీవ్ ,సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు చల్ల నారాయణ, రైతుబంధు సుమితి మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు,ఏఎంసీ వైస్ చైర్మన్ చందన్, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**-రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

సూర్య, సెంటినరీ కాలనీ



పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రామగిరి మండలం లో పర్యటించి కలవచర్ల గ్రామంలో 20 లక్షల అంచనా విలువ తో నిర్మించిన పల్లె దవాఖానాను ప్రారంభించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పల్లె దవాఖానాలో ఏర్పాటు చేసిన రిజిస్ట్రేషన్ కౌంటర్, డిస్పెన్సరీ, వెయిటింగ్ హాల్, ల్యాబ్ ఏరియా, యోగా, డ్రెస్సింగ్ రూమ్ లను పరిశీలించి, పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు అందించనున్న వైద్య సేవలు, ఔషధ వివరాలను, గర్భిణులకు అందించు వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారులు, సిబ్బందితో మాట్లాడుతూ, పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, డాక్టర్లు, సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి, పల్లె దవాఖానలో, ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న సేవల గురించి గ్రామ ప్రజలకు వివరించాలని, వారితో మమేకమై ప్రభుత్వపరంగా అందిస్తున్న వైద్య సేవలపై భరోసా కల్పించాలని, గ్రామ పరిధిలో ఉన్న గర్భిణీలు అనీమియాతో బాధపడకుండా ఐరన్ టాబ్లెట్లు విధిగా అందించాలని తెలిపారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్, తహసీల్దార్ రామచంద్ర రావు, ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, సర్పంచ్ గంట పద్మ వెంకట రమణారెడ్డి, ఉప సర్పంచ్, ఎంపిటిసి సందీప్, గ్రామ వార్డు సభ్యులు, కో ఆప్షన్ మెంబర్స్, ఇతర ప్రజాప్రతినిధులు, వైద్య అధికారి డాక్టర్ ప్రదీప్, ఎం.ఎల్.హెచ్.పి.- బి. ధీరజ, ఎం.పి.హెచ్. డబ్ల్యూ డి. తార, పి.తిరుమల, ఆశా లు డి.విజయ లక్ష్మీ, ఆర్. రాజ్యలక్ష్మి, టి. స్వప్న, ఈ.శారద, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు నేత ప్రత్యేక పూజలు

**- వేములవాడ రాజన్న, కొండగట్టు అంజన్న, ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహుని కి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు.**

సూర్య జగిత్యాల ప్రతినిధి





తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, మహానది పత్రిక ఎడిటర్, ఏవీఎన్ టీవీ న్యూస్ చానల్ సీఈఓ మామిడి సోమయ్య కుటుంబ సభ్యులతో కలిసి శనివారం జగిత్యాల జిల్లాలోని ధర్మపురిలో గల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు సోమయ్య కుటుంబ సభ్యులకు ఆశీర్వచనాలు అందించారు. అదేవిధంగా స్వామి వారి ప్రసాదం అందజేశారు. సమాజంలో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని, ముఖ్యంగా జర్నలిస్టులు క్షేమంగా ఉండాలని స్వామి వారిని కోరుకున్నట్లు మామిడి సోమయ్య తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరింపజేయాలని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని కోరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ద్యావర సంజీవరాజు, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఎన్. జయపాల్, జిల్లా కోశాధికారి మేన్నెని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మామిడి సోమయ్య దంపతులు అంతకు ముందు వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా కొండగట్టు ఆంజనేయస్వామిని కూడా దర్శించుకున్నారు.

## సింగరేణి రిటైర్డ్ కార్మికుడు ఆత్మహత్య

సూర్య-పెద్దపల్లి రూరల్



మండలం లోని పెద్ద కల్వల గ్రామంలో సింగరేణి రిటైర్డ్ కార్మికుడు నర్రపోచాలు(58) శుక్రవారం రాత్రి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఉరి వేసుకున్న పోచాలు ను గమనించిన మృతుని బంధువులు వెంటనే పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు, పోచాలు మరణించినట్లు ధ్రువీకరించారు. మద్యానికి బానిసైన నర్రపోచాలు, మద్యం మత్తులో ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు, భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ మల్లేష్ తెలిపారు. మృతునికి భార్య, ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## ప్రజలకి ఇచ్చిన ప్రతి హామీ నేరవేరుస్తాం

**-ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే, ఆది శ్రీనివాస్**

సూర్య వేములవాడ



ప్రజలకి ఇచ్చిన ప్రతి హామీ నేరవేరుస్తాం అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం వేములవాడ అర్బన్ మండలం చింతల్ తాన, అరెపల్లి గ్రామాల్లో కృతజ్ఞత ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం రుద్రవరం గ్రామంలో తెప్పె పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన విజయానికి అహర్నిశలు కృషి చేసిన గ్రామాల ప్రజానీకానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ముంపు గ్రామాల సమస్యలు అన్ని ఇన్ని కాదు అని ప్రతి గ్రామం సమస్యల మయంగా ఉన్నాయని అన్నారు.. గత%శీ%లో ముంపు గ్రామాల సమస్యలపై పోరాటం చేసిన వాడిగా ఇక్కడి సమస్యలపై స్పష్టమైన అవగాహన ఉన్నవాడిగా తప్పకుండా ముంపు గ్రామాల ప్రజలకు అండగా ఉంటానన్నారు.. ముంపు గ్రామాల సమస్యలు నాతోపాటు ప్రభుత్వంలో ఉన్న పెద్దలకి కూడా తెలుసని వారు కూడా మనతోపాటు ఆందోళనలో పాల్గొన్నారని గుర్తు చేశారు. మీ దయతో ఎన్నికల్లో గెలిచానని,ఈ పదవి ప్రజలకు అంకితం చేస్తున్నానని అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం మొదటగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి వచ్చిందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీపథకం కింద 10 లక్షల వరకు అమలు చేశామని అన్నారు.. నా గెలుపులో భాగస్వామ్యమైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జగిత్యాల రూరల్ జగిత్యాల రూరల్ అర్బన్ మండలాలకు

# ఇన్చార్జి ఎంపీపీ లే దిక్కు



జగిత్యాల రూరల్

అర్బన్ మండలాలకు ఇన్చార్జి ఎంపీపీలనె కొనసాగిస్తూ అధికారులు రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి. జగిత్యాల రూరల్ ఎంపీపీ స్థానం బీసీ జనరల్ కు కేటాయించగా చల్గల్ నుండి గెలుపొందిన గాజర్ల గంగారం ను ఎంపీపీగా ఎన్నుకున్నారు. అయితే 2021 లో సెకండ్ వేవ్ కరోనా బారిన పడి ఆయన మృతి చెందారు. పొలాస నుండి గెలుపొంది వైస్ ఎంపీపీగా కొనసాగుతున్న పాలెపు రాజేంద్ర ప్రసాద్ కు ఇంచార్జ్ ఎంపీపీగా బాధ్యతలు అప్పగించారు. జగిత్యాల అర్బన్ ఎంపీపీ స్థానం ఎస్సీ మహిళకు కేటాయించగా ధరూర్ నుండి గెలుపొందిన మేదరి వనితను ఎంపీపీగా ఎన్నుకున్నారు. అయితే అనారోగ్యంతో ఆమె 2021లో మృతిచెందగా వైస్ ఎంపీపీ మూలాసపు లక్ష్మిని ఇన్చార్జి ఎంపీపీగా నియమించారు. అయితే ఇన్చార్జిలుగా వారు రెండు సంవత్సరాల నుండి తమ పదవుల్లో కొనసాగుతున్న ఎన్నికలు నిర్వహించకపోవడంతో ఆయా కుల సంఘాల నాయకులు అసంతృప్తితో ఉన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రిజర్వేషన్ల ప్రకారమే ప్రజాప్రతినిధులు పదవుల్లో కొనసాగేలా చొరవ చూపాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

### రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు.



**- కాయితీ శంకర్, ఎస్సి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు**

ఏండ్ల తరబడి పదవులు ఖాళీగా ఉన్నా అధికారులు ఎన్నికలు నిర్వహించకుండా ఇంచార్జీలతో పాలన కొనసాగిస్తూ రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేద్కర్ ఆశయాలు నీరు కారేలా ప్రవర్తిస్తున్నారు.

### బి సి లను చిన్నచూపు చూస్తున్న అధికారులు

**- అనుమాండ్ల జయశ్రీ, కౌన్సిలర్, జగిత్యాల**



బి సి లను అధికారులు చిన్న చూపు చూస్తున్నారు. రిజర్వేషన్ ప్రకారం జగిత్యాల ఛైర్మెన్ బి సి మహిళకు కేటాయిస్తే అగ్రవర్ణాలకు చెందిన వారికి పరిపాలన బాధ్యతలు అప్పగించి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు

# సీనియర్ సిటిజన్స్ సంక్రాంతి సంబరాలు

**సూర్య జగిత్యాల టౌన్**

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాలజిల్లా శాఖ ఆధ్వర్యంలో భోగి,సంక్రాంతి పండుగల సంబరాలను అస్సోసియేషన్ కౌన్సెలింగ్ కేంద్రం ఆవరణలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా అంబుడ్స్ మెన్ అధికారి కె.కృష్ణా రెడ్డి, టీ.ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు భోగ శశిధర్,టీ రెవెన్యూ ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు ఎం.డి.వకీల్ ,సభాధ్యక్షులుగా తెలంగాణ అల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షు డు హరి ఆశోక్ కుమార్ వ్యవహ రించారు. ఈ సందర్భంగా కృష్ణా రెడ్డి,శశిధర్, వకీల్‌లు మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో కళాకాం తులను నింపే పండుగ సంక్రాంతి అని అన్నారు. సీనియర్ సిటీజేన్స్ అస్సోసియేషన్ జిల్లా అధ్యక్షు డు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ వయోధికులకు భరోసా కల్పించేందుకు తమ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహా రావు అభ్యర్థన మేరకు నూతన ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వయో వృద్ధుల సంరక్షణ చట్టం పకడ్బందీగా అమలుకు అధికారులకు ఆదేశాలు జారీ చేయడం పట్ల కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. గత రెండు రోజులుగా



వివేకానంద స్టేడియంలో ముగ్గుల పోటీలు,పతంగుల పోటీలు, తమ అస్సోసియేషన్ కార్యాలయంలో చదరంగం, చెస్, క్యారం పోటీలు నిర్వహించారు. శనివారం భోగి ,సంక్రాంతి పండుగల సందర్భంగా విశిష్ట సీనియర్ సిటీజన్స్ కు, ఆదర్శ దంపతులకు సన్మానాలు చేశారు. ముగ్గులు పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్ బహుమతులు పొందిన సీనియర్ సిటిజన్ల మహిళలకు జిల్లా అంబుడ్స్ మెన్ అధికారి కృష్ణా రెడ్డి, సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ చేతుల మీదుగా, చెస్,చదరంగం, క్యారం, పతంగుల పోటీల్లో,ముగ్గుల పోటీల్లో విజేతలకు రిటైర్డ్ జిల్లా మహిళా సంక్షేమ అధికారి అరిగెల విజయ లక్ష్మి, రిటైర్డ్ డిఎస్పి.సయ్యద్ యూసుఫ్ చేతుల మీదుగా బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పి.సి.హన్మంత రెడ్డి, ఎం.డి.యాకూబ్, కోశాది ,కారి వెలుముల ప్రకాష్ రావు, ఆర్గనైజింగ్ జిల్లా కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు, కొయ్యడ సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి దిండిగల విట్ఠల్, జి.రాజ్ గోపాల చారి,మహిళా కార్యదర్శి కరుణ, పట్టణ అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది సతీష్ రాజ్,కార్యదర్శి మానాల కిషన్,కోశాధికారి సింగం భాస్కర్,జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్. కోరుట్ల అధ్యక్షుడు,పబ్బా శివానం దం, మెట్ పల్లి అధ్యక్షుడు ఒజ్జల బుచ్చి రెడ్డి, రాయికల్ అధ్యక్షుడు సాయన్న,బుగ్గారం అధ్యక్షు డు కండ్లే గంగాధర్, సారంగాపూర్ అధ్యక్షు డు గంగ రెడ్డి,మల్యాల అధ్యక్షుడు దేవా రెడ్డి, కథలా పూర్ అధ్యక్షుడు అల్లూరి బాపు రెడ్డి,మేడి పల్లి అధ్యక్షుడు వి.గోవర్ధన్ రావు, మురళీదర్, ఎక్బాల్ హుస్సేన్ ,,ఎం.డి.ఎక్బాల్,శ్రీనివాన రావు,రంగం రాజయ్య,నాగరాజు,పుత్రయ్య,అల్లూరి బాపు రెడ్డి, జిల్లా,డివిజన్,మండలాల,గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



26 డివిజన్ మున్నూరు కాపు అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో శనివారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఇట్టి ముగ్గుల పోటీలప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి అంజన్ కుమార్, నగరం మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు నలువల రవీందర్ పుష్పలత ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. మొదటి బహుమతి ఆకుల తేజస్విని, రెండవబహుమతి బోనాల సునీత,మూడవ బహుమతి దాడి విజేతకు బహుమతి ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వైద్యుల శ్రీదేవి మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘ నాయకులను అభినందిస్తూ మన ఆడపడుచులను ఉత్సవ పరిచే విధంగా ఈ రంగవల్లి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు మున్నూరు కాపు అభిదేవ సంఘానికి అభినందనలు తెలియజేయడం జరిగింది. అనంతరంసంఘం తరపున అతిథులను సాల్వతో సన్మానించడం జరిగింది. ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకు సంఘం తరపున కన్సిలేషన్ బహుమతులు ప్రధానం చేయడం కృతజ్ఞతలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మున్నూరు కాపు యువత కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు రోళ్ళ సతీష్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మహేష్ ,నర్సింగ్, రమేష్, శీను, అభిలాష్ , వెంకటేష్ పాల్గొన్నారు.

## అఖిల గాండ్ల మహిళా సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని అఖిల గాండ్ల తిలకేశ్వర మహిళా సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించినట్లు పెద్దపెల్లి జిల్లా అధ్యక్షురాలు వెన్నంపల్లి లక్ష్మి తెలిపారు, శనివారం రోజున జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో జరిగిన ముగ్గుల పోటీలకు గాండ్ల మహిళా సంఘం సభ్యులు అధిక సంఖ్యలో ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి హాజరైన గాండ్ల మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జక్కం రమాదేవి ముగ్గుల పోటీలను ప్రారంభించి మాట్లాడారు మహిళలు తెలంగాణ సాంప్రదాయాలు సంస్కృతి లను ప్రదర్శిస్తూ ముగ్గులు వేసి పలువురిని ఆలరించారని అన్నారు ఇదే ఉత్సాహంతో మహిళలు జిల్లా సంఘం చేపట్టే పోటీలలో పాల్గొనాలని కోరారు ఈ సందర్భంగా విజేతలుగా ప్రథమ బహుమతి పోతూనూరి అఖిల శ్రీ, ద్వితీయ బహుమతి సహస్ర తృతీయ బహుమతి జక్కం ప్రియాంక లను ఎంపిక చేశారు, విజేతలకు గాండ్ల యువజన సంఘం రాష్ట్ర నాయకులు లెక్కల నగేష్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి జక్క మారుతి మహిళా సంఘం గౌరవ అధ్యక్షులు జక్కం రాధమ్మ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పోతునురి స్వప్న, వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కం సుజాత పుణ్యవతి శ్రీదేవి లతోపాటు నాయకులు నర్మేటి శేఖరయ్య జక్కం సత్యనారాయణ ఆంజనేయులు జక్కం మధు తో పాటు పది రూపాయల ఉన్నారు.

## సామాజిక సమస్యలపై జిల్లా పోలీస్ కళాబృందం అవగాహన

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు బుగ్గారం పోలీస్ స్టేషన్ పరిధిలో మద్దునూరు గ్రామంలో పోలీ స్ కళా బృందం మూఢ నమ్మకాలు, ఆత్మహత్యల నివారణ, రోడ్డు ప్రమా దాలు మరియు ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంట్ ల మోసాలు, సైబర్ మోసాలు,నివారణ పై అవగాహన సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఎస్.ఐ సందీప్ మాట్లాడుతూ నేను సైతం అనే కార్యక్రమం ద్వారా పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించాలని గ్రామస్థులను కోరారు. తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని, ప్రభుత్వం , పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. గ్రామంలో చిన్న చిన్న తగదలకు పోయి జీవితం నాశనము చేసుకొవద్దని, నేరరహిత గ్రామలుగా చేయడానికి ప్రజలు కృషి చేయాలనీ సూచించారు. మంత్రాలు తంత్రాలు ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలపాలన్నారు, 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పోలీసు సిబ్బంది, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నరసింహుని సన్నిధిలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్ పూజలు

**సూర్య ధర్మపురి:**



జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంనకు తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమీషనర్ అనీల్ కుమార్ ఐఏఎస్ శనివారం కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. దేవస్థానం సాంప్రదాయం ప్రకారం వారికి పూర్ణకుంభం, మేళతాళాలతో స్వాగతం పలికారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదిం చారు. అనంతరం దేవస్థాన కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ శేష వస్త్రం ప్రసాదం ఇచ్చి సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, ముత్యాల శర్మ , ప్రవీణ్ కుమార్, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, ముఖ్య అర్చకులు నంభి శ్రీనివాసాచార్యులు , రెనవేషన్ కమిటి సభ్యులు ఇనగంటి రమా వెంకటేశ్వరరావు, అక్కనపల్లి సురేందర్ , సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అభిషేకం పురోహితులు బొజ్జ సంతోష్ కుమార్, సంపత్ కుమార్, అర్చకులు నంభి నరసింహ మూర్తి, అశ్విన్ కుమార్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి కొనసాగుతున్న వలసలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ప్రజలు బొంద పెట్టడం ఖాయమని సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు.సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేకే మహేందర్‌రెడ్డి సమక్షంలో నేరెళ్ల ఫాక్స్ వైస్ చైర్మన్ బొంగరం శ్రీనివాస్ రెడ్డి, బిఎస్పి సీనియర్ నాయకుడు బొంగారపు జనార్దన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీటితోపాటు తంగళ్ళపల్లి మండలంలోని బస్వాపూర్,జిల్లెల్ల,రామచంద్ర పూర్, మల్లాపూర్ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఈరోజు కేకే మహేందర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.వీరికి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి కర్రవాసి వాత పెట్టారని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో పార్టీని బొంద పెట్టడం ఖాయమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు.గత పాలకులు సిరిసిల్లలోని సహజ సంపదను దోసుకు వెళ్లారని గ్రామాలలో కొంతమంది మాత్రమే బాగుపడ్డారని, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ప్రతి పథకం అర్హులందరికీ అందేలా కృషి చేస్తామని కేకే అన్నారు.ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి జడ్పిటిసి కూర్మాని మంజుల లింగారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జలగం ప్రవీణ్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చుక్క రాజ,ప్రధాన కార్యదర్శి మునిగల రాజు,సత్తు శ్రీనివాస్ రెడ్డి,హారిక రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోదాదేవి కళ్యాణంలో పాల్గొన్న జువ్వడి కృష్ణారావు

**సూర్య, మెట్ పల్లి టౌన్**

మెట్ పల్లి మండలం మెట్ల చిట్టాపూర్ గ్రామంలో ప్రసిద్ధి చెందిన రామాలయంలో శనివారం జరిగిన గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృషణారావు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ సమీపంలో ఈతనల్ ఫ్యాక్టరీ కోసం కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు.అలాగే మండలం లోని జగ్గసాగర్ గ్రామం లో సంక్రాతి సందర్బంగా నిర్వహిస్తున్న క్రికెట్ మ్యాచ్ నూ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ శేఖర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, మాజీ %పీుజ% ఆనంద్, నియోజకవర్గంయూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇల్లేందుల రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బండి ప్రశాంత్, గ్రామ శాఖ యువజన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పిడుగు మోహన్ రెడ్డి,రవీందర్ రెడ్డి ,రాజేష్ ,రవి, నవీన్, గంగారెడ్డి, చిరంజీవి, విజయ్ పటేల్, బోల్కమ్ శివ తదితరులు పాల్గొన్నారు.

## ఈ చిన్నితెర మెరుపులు. వెండి తెర వెలుగులు కావాలి

**-కాచిడి గోపాల్ రెడ్డి, సినీదర్శకులు.**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఈ నాడు చిన్ని తెరపై మెరుస్తున్న ఈ కళాకారులందరూ రేపు వెండితెర వెలుగువై ప్రకాశించాలని సినీ దర్శకులు కాబడి గోపాల్ రెడ్డి పలుపు నిచ్చారు.కరీంనగర్ ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో ప్రతినెల 2వ, నాల్గవ శనివారాల్లో జరిగే "చిన్ని తెర'కార్యక్రమంలో భాగంగా ప్రదర్శించిన ' మకర సంక్రాంతి, మా ఇంటి ఆడబిడ్డ' లింగనిబిడ్డ, షార్ట్ ఫిల్మ్,ట్రేలర్ ప్రదర్శించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కరీంనగర్, ఉత్తర తెలంగాణ ప్రాంతంలో అత్యుత్తమ ప్రతిభ కలిగిన కళాకారులు, దర్శకులుఇతర సాంకేతిక నిపుణులున్నారు. వీరంతా షార్ట్ ఫిలింస్లో వారి ప్రతిభను నిరూపించుకుంటూ మెయిన్ స్ట్రీం సినిమాలకి రావాల్సిందిగా పిలుపునిచ్చారు. కఫీసా అధ్యక్షులు పొన్నం రవిచంద్ర,ప్రధాన కార్యదరి లక్ష్మీ గౌతం, కోల రాంచంద్రారెడ్డి, సయ్యద్ ముజఫర్, గాజోజు నాగభూషణం, వెంకటేశ్వర్లు, శంకరయ్య అశోకారావు, చంద్రమౌలి. కుమార్, సదాశ్రీ, విలాసాగరం రమీందర్,రమేష్ పాల్గొన్నారు.

